


నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

వసంతాల ఆదర్శోద్యమం 2004-2026





ఆదివారం 11-10-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 172 రూ॥ 6.00





# కాక్రోచ్ వ్యూహాన్ని అడ్డుకున్న ప్రభుత్వం




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- వ్యూహాత్మకంగా వ్యవహరించిన ప్రభుత్వం
- క్రెడిట్ వార్ మధ్య నలిగిన నిరసన ప్రదర్శన
- ఎక్కడికక్కడ కీలకనేతల అరెస్ట్
- కంచుకోటగా మారిన జంతర్‌మంతర్
- కాంగ్రెస్–ఆప్‌ల మధ్య ఆధిపత్యపోరు
- కీలకమైన పదవ తేదీన రాహుల్ చెన్నైలో ప్రత్యక్షం!
- కేరళలో కాంగ్రెస్–సీపీఎం మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గు
- ఇండియా కూటమి–కలగాపులగం రాజకీయాలు
- ప్రభుత్వ కఠిన వైఖరితో ప్రెస్‌మీట్లకు, సోషల్ మీడియాలకే పరిమితం

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**

న్యూఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ అక్టోబర్ 10 చేపట్ట తలపెట్టిన భారీ నిరసన ప్రదర్శన దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపినమాట వాస్తవం. అయితే గత అనుభవాల రీత్యా కేంద్రం అప్రమత్తమై కౌంటర్? వ్యూహాన్ని కఠినంగా అమలు చేయడంతో ప్రస్తుతం పైచేయి సాధించినట్టు స్పష్టమవుతోంది. ఢిల్లీ సరిహద్దులు మరియు సెంట్రల్ ఢిల్లీ ప్రాంతాలు దాదాపు 43,000 మందికి పైగా పోలీస్ మరియు పారామిలిటరీ బలగాల కాపలాతో ఒక కోటలా మారిపోయాయి. రోడ్లపై ఇనుప ముళ్ల కంచెలను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ, ఎంతమందిని అరెస్ట్ చేసినా శాంతియు తంగా నిరసన తెలిపి తీరుతామని కాక్రోచ్ పార్టీ శ్రేణులు స్పష్టం చేసినా పెద్దగా సక్సెస్ అయినట్టుకనిపించడంలేదు. ఈ నిరసనలకు పోటీగా 'లాల్ హిట్ జనతా పార్టీ' పేరుతో మరికొందరు జనపథ్ వద్ద ప్రతి–ర్యాలీ చేపట్టడం గమనార్హం! ఇదే సమయంలో కాషాయ జెండాలతో వేలాది మంది జంతర్ మంతర్ వద్దకు తరలివస్తున్నట్లు వార్తలు మరియు వీడియోలు సోషల్ మీడియా లో విపరీతంగా వైరల్ అయ్యాయి. తర్వాత ఈ వార్తలు ఫేక్ అని తేలింది. ఈ నిరసనకు వ్యతిరేకంగా తాము కార్యకర్తలను సమీకరించడం గానీ, జంతర్ మంతర్ వద్దకు రావడం గానీ చేయడం లేదని బజరంగ్ దళ్ అధికారికంగా ప్రకటించింది. కొందరు కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆ సంస్థ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో భారీగా కాషాయ జెండాలతో ర్యాలీలు తీస్తున్నట్లు చూపిస్తున్న వీడియోలు ఈనాటివి కావు. అవి గతంలో పశ్చిమ బెంగాల్ ఎన్నికల విజయోత్సవాలు, ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక వేడుకలు (రాయ్‌గఢ్ కోట) మరియు పాత బైక్ ర్యాలీలకు సంబంధించిన విభిన్న పాత క్లిప్పింగులను కొందరు తప్పుగా చిత్రీకరిస్తూ వైరల్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ మరియు సెంట్రల్ ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో బీఎన్ఎస్ సెక్షన్ 163 (పూర్వపు సెక్షన్ 144) కఠినంగా అమలులో ఉంది. ఏ రకమైన నిరసనలకు లేదా గుంపులుగా చేరడానికి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. దాదాపు 43,000 మందికి పైగా ఢిల్లీ పోలీసులు మరియు పారామిలిటరీ (సీఏపీఎఫ్) బలగాలు జంతర్ మంతర్ రోడ్, జనపథ్ పరిసరాలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని భారీగా బారికేడ్లు, ముళ్లకంచెలు ఏర్పాటు చేశారు. ఎవరైనా నిరసనలకు ప్రయత్నిస్తే వెంటనే అదుపులోకి తీసుకుంటున్నారు.

## ప్రధాన డిమాండ్, నిరసన నేపథ్యం

దేశంలో ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయని, లక్షలాది మంది ఓటర్ల పేర్లను తొలగించారని ఆరోపిస్తూ, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, అలాగే ఎన్నికల సంస్కరణలు చేపట్టాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది. నిరుద్యోగ యువతను ఉద్దేశించి గతంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చేసిన కొన్ని వ్యాఖ్యలకు వ్యతిరేకంగా అభిజీత్ దీప్కే అనే యువకుడు ఈ పార్టీని ఒక వ్యంగ్య సోషల్ మీడియా ప్రచారంగా మే 2026లో ప్రారంభించారు. ఇది క్రమంగా దేశవ్యాప్తంగా యువత, విద్యార్థుల మద్దతుతో ఒక పెద్ద ఉద్యమంగా మారింది. గత జూలైలో వీరు చేసిన నిరసనల కారణంగా అప్పటి విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చింది.

## ఎక్కడికక్కడ అరెస్ట్‌లు

ముంబై నుంచి విమానంలో ఢిల్లీ విమానాశ్రయం చేరుకున్న కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రతినిధి సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను ఢిల్లీ పోలీసులు విమానం దిగ గానే అదుపులోకి తీసుకున్నారు. జంతర్ మంతర్ వద్దకు నిరసన కోసం తరలివస్తున్న సుమారు 500 మందికి పైగా నిరసనకారులను పోలీసులు ఇప్పటికే ఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో అదుపు లోకి తీసుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఢిల్లీకి వస్తున్న దాదాపు 10,000 మంది కార్యకర్తలను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జంతర్ మంతర్ వద్ద నిరసనలకు కనీసం 10 రోజుల ముందే దరఖాస్తు చేసుకోవాలనే నిబంధనను పాటించలేదనే కారణంతో ఢిల్లీ పోలీసులు ఈ ప్రదర్శనకు అనుమతి నిరాకరించారు. ఢిల్లీలో ప్రస్తుతం భద్రత నిమిత్తం బీఎన్ఎస్ సెక్షన్ 163 (పూర్వపు సెక్షన్ 144) అమలులో ఉంది. నిరసనకారులు ఢిల్లీకి చేరుకోకుండా ఉండేందుకు వీలుగా న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ల కు వచ్చే దాదాపు 250 కి పైగా మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రైల్వే శాఖ తాత్కాలికంగా రద్దు చేసింది. ఢిల్లీలోని దాదాపు 45 నుండి 50 కి పైగా ప్రధాన మెట్రో స్టేషన్ల ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లను పోలీసులు మూసివేయించారు. నిరసన ప్రాంతమైన సెంట్రల్ ఢిల్లీ చుట్టుపక్కల 4 కిలోమీటర్ల పరిధిలో మొబైల్ ఇంటర్నెట్ సేవలను శుక్రవారం రాత్రి నుండి శనివారం రాత్రి వరకు నిలిపివేశా రు. మెట్రో స్టేషన్లను, రైళ్లను పూర్తిగా మూసివేయడంపై సుప్రీంకోర్టు స్పందిస్తూ.. "ఈగను చంపడానికి సుత్తిని వాడొద్దు" అంటూ వ్యాఖ్యానించింది. మెట్రో స్టేషన్లను పూర్తిగా బంద్ చేయకూడదని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా కొన్ని సేవలను కొనసాగించాలని స్పష్టం చేసింది.

## కేజ్రీవాల్ ఆగ్రహం

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఈ నిరసనల్లో నేరుగా భాగస్వామి కానున్నారు. సీజేపీ (కాక్రోచ్ జనతా పార్టీ) నాయకుల అరెస్టులపై ఆయన తీవ్రంగా స్పందించారు. జంతర్ మంతర్ వద్ద శనివారం (అక్టోబర్ 10) జరగబోయే నిరసన ప్రదర్శనలో తానే స్వయంగా తన కుటుంబంతో సహా పాల్గొంటానని కేజ్రీవాల్ శుక్రవారమే అధికారికంగా ప్రకటించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి యువత అంతా ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కేజ్రీవాల్ ఈ నిరసనల్లో పాల్గొంటానని ప్రకటించిన నేపథ్యంలో, ముందస్తు చర్యగా ఢిల్లీ పోలీసులు కేజ్రీవాల్ నివాసాన్ని చుట్టుముట్టారని, ఆయన ఇళ్లను ఒక కోటలా మార్చేసి ఆంక్షలు విధించారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వర్గాలు ఆరోపించాయి. ప్రస్తుతం ఢిల్లీ పోలీసులు కేజ్రీవాల్‌ను నిరసన వేదిక వైపు వెళ్లకుండా అడ్డుకునేందుకు గృహ నిర్బంధం లేదా కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

## కాంగ్రెస్ మద్దతు

కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలకు సంబంధించి రాహుల్ గాంధీ నేతఅత్వం లోని కాంగ్రెస్ పార్టీ తమ పూర్తి మద్దతును ప్రకటించింది. విమానాశ్రయంలో సీజేపీ నాయకుల అరెస్టును రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. జంతర్ మంతర్ వద్దకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లకుండా ఉండేందుకు ఢిల్లీ పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఢిల్లీలోని ముఖ్య కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ పదాధికారులను పోలీసులు శనివారం ఉదయాన్నే వారి నివాసాల వద్దే ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు లేదా గృహ నిర్బంధం చేశారు. జంతర్ మంతర్ పరిసరాలను పోలీసులు పూర్తిగా దిగ్బంధించడంతో, కొంతమంది కాంగ్రెస్ మరియు యూత్ కాంగ్రెస్‌కార్యకర్తలు పార్లమెంట్ స్ట్రీట్ సమీపంలో గుంపులుగా చేరి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ నిరసన తెలియజేయడానికి ప్రయత్నించారు. అయితే, అక్కడ మోహరించిన బలగాలు వారిని వెంటనే అదుపులోకి తీసుకుని పోలీసు వాహనాల్లో తరలించాయి. రోడ్లపై ఆంక్షలు ఎక్కువగా ఉ న్నందున, ఈ ఓటర్ల జాబితా అక్రమాలపై మరియు ఎన్నికల కమిషన్ తీరుపై రాబోయే పార్ల మెంట్ సమావేశాలలో ప్రతిపక్ష 'ఇండియా' కూటమి తరఫున ఉమ్మడిగా పోరాటం చేస్తామని, ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని కాంగ్రెస్ అగ్రనాయకత్వం వెల్లడించింది.

## కాంగ్రెస్–ఆప్‌ల మధ్య క్రెడిట్ వార్

జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళన విషయంలో కాంగ్రెస్ మరియు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ల మధ్య తీవ్రమైన రాజకీయ విభేదాలు, క్రెడిట్ వార్ (రాజకీయ మైలేజ్ కోసం పోటీ) నడుస్తున్నాయి. పైకి రెండు పార్టీలు నిరసనలకు మద్దతు ఇస్తున్నట్లు కనిపిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఈ ఉద్యమాన్ని ఎవరు లీడ్ చేయాలనే దానిపై అంతర్గత పోరు నడుస్తోంది. సీజేపీ పిలుపునిచ్చిన అక్టోబర్ 10 నిరసనలకు ఆప్, లెఫ్ట్ పార్టీలు నేరుగా మద్దతు ప్రకటించాయి. అయితే కాంగ్రెస్ పార్టీ ఈ ఉమ్మడి వేదికకు కొంత దూరంగా ఉంటూ, ప్రత్యేక జాతీయ నిరసనలకు పిలుపునిచ్చింది. గత జూలైలో (నీట్ పేపర్ లీక్ సమయంలో) జంతర్ మంతర్ వద్ద సీజేపీ నేతఅత్వంలో ఒక నెల పాటు నిరసనలు జరిగాయి. అయితే ఆ ఉద్యమం ఉధఅతంగా ఉన్న సమయంలో రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్‌లు హఠాత్తుగా ప్రధానమంత్రి నివాసం వైపు మార్చ్ నిర్వహించారు. దీనిపై ఆప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నెల రోజులుగా శాంతియుతంగా విద్యార్థులు చేస్తున్న ఆందోళనల క్రెడిట్‌ను, మీడియా అటెన్షన్‌ను కాంగ్రెస్ తన రాజకీయ ప్రయోజనాల కోసం హైజాక్ చేసిందని అప్పట్లో ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిషి బహిరంగంగా నే ఆరోపించారు. ఈ కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు మరియు వ్యూహాల వెనుక ఆమ్ ఆద్మీ పార్టీ హస్తం ఉందని, ఇది ఆప్ నడిపిస్తున్న ఒక ప్రాక్సీ ఉద్యమమని కాంగ్రెస్ అంతర్గతంగా భావి స్తోంది. ఇటీవల ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో సీజేపీ కో–కన్వీనర్ అశుతోష్ రాంకా, కాంగ్రెస్ ప్రతినిధులను కలవడానికి నిరాకరించడంపై కాంగ్రెస్ నేత రీతమ్ సింగ్ మండిపడ్డారు. "ఆప్ చెప్పడం వల్లే" సీజేపీ నేతలు కాంగ్రెస్‌తో కలవడం లేదని ఆయన బహిరంగానే విమర్శించా రు. సుప్రీంకోర్టు ఇటీవల నిరసనకారులపై నమోదైన ఎఫ్?ఐఆర్?లను కొట్టివేసినప్పుడు కూడా, దానికి తామే కారణమంటూ కాంగ్రెస్ మరియు సీజేపీ అనుకూల శ్రేణులు సోషల్ మీడియాలో పరస్పరం వాదించుకున్నాయి. ఢిల్లీలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను దఅష్టిలో ఉంచుకుని, యువత మరియు విద్యార్థుల మద్దతు ఉన్న ఈ 'సీజేపీ' ఉద్యమాన్ని తామే లీడ్ చేస్తున్నామని నిరూపించుకోవడానికి ఇరు పార్టీలు పోటీ పడుతున్నాయి. రాహుల్ గాంధీ, కేజ్రీవాల్ ఇద్దరూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నప్పటికీ... యువత అజెండాను ఎవరు తమ వైపు తిప్పుకోవాలనే విషయంలో ఈ ఇద్దరి మధ్య తీవ్రమైన అంతర్గత పోటీ నెలకొంది. తాము మొదటి నుండి విద్యార్థుల, నిరుద్యోగుల పోరాటానికి అండగా నిలిచామని, అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా రోడ్డుపైకి వస్తుండటంతో కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియాలో సీజేపీ నిరసనలకు సంబంధించిన 'హాష్‌ట్యాగ్‌లను' హైజాక్ చేయడానికి కాంగ్రెస్ ఐటీ సెల్ ప్రయత్నిస్తోందని ఆప్ మండిపడింది. నిరసనలకు పిలుపునిచ్చిన సీజేపీ నాయకులను ఢిల్లీ పోలీసులు విమానాశ్రయంలోనే అరెస్ట్ చేస్తే, అరవింద్ కేజ్రీవాల్ కేవలం ట్వీట్లకే పరిమితమయ్యారని ఢిల్లీ కాంగ్రెస్ నేతలు ఎద్దేవా చేశారు. "కేజ్రీవాల్ కేవలం ఫోటోల కోసం, రాజకీయ డ్రామాల కోసమే నిరసనల్లో పాల్గొంటామని చెప్పారు తప్ప, నిజాయితీగా పోరాడే ఉద్దే శం ఆయనకు లేదు" అని కాంగ్రెస్ విమర్శించింది. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా ఈ రెండు పార్టీలు 'ఇండియా' కూటమిలో భాగస్వాములుగా ఉన్నప్పటికీ, ఢిల్లీలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ క్రెడిట్ వార్ తీవ్ర రూపం దాల్చింది. శుక్రవారం రాహుల్ గాంధీ నేతఅత్వంలో ప్రతిపక్ష ఎంపీలు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన ప్రతినిధి బఅందంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీలు ఎవరూ పాల్గనకపోవడం గమనార్హం. కాంగ్రెస్ ఒంటరిగా క్రెడిట్ తీ సుకోవాలని చూస్తోందని ఆప్ భావించడమే దీనికి ప్రధాన కారణమని సమాచారం. ఉదయం నుండి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆప్ మరియు కాంగ్రెస్ మద్దతుదారులు పరస్పర విమర్శలకు దిగుతున్నారు. గత జూలైలో జరిగిన నీట్ నిరసనల క్రెడిట్‌ను కాంగ్రెస్ ఎలా దొంగిలించిందో వివరిస్తూ ఆప్ శ్రేణులు పాత వీడియోలను షేర్ చేస్తుంటే, రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిరుద్యోగంపై మాట్లాడిన క్లిప్పింగ్స్‌ను కాంగ్రెస్ కార్యకర్తలు ట్రెండ్ చేస్తున్నారు. ఢిల్లీలో భారీగా మోహరించిన పోలీసులు ఇరు పార్టీల స్థానిక నాయకులను జంతర్ మంతర్ వైపు రాకుండా ముందస్తు గా అదుపులోకి తీసుకోవడంతో, ఈ క్రెడిట్ పోరు ప్రస్తుతం రోడ్ల మీద కంటే ప్రెస్ కాన్ఫరెన్స్‌లు, సోషల్ మీడియా వేదికల్లోనే ఎక్కువగా సాగుతోంది. ఉమ్మడి శత్రువైన కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కంటే, ఈ యువజన ఉద్యమం ద్వారా వచ్చే పొలిటికల్ మైలేజ్‌ను ఎవరు దక్కించుకోవాలనే దానిపైనే ఢిల్లీ ఆప్, కాంగ్రెస్ నేతలు ఎక్కువగా ఫోకస్ పెట్టినట్లు స్పష్టమవుతోంది.

## చెన్నైలో రాహుల్!

చెన్నైలోని ఐలాండ్ గ్రౌండ్స్ వేదికగా 10వతేదీ సాయంత్రం 5:00 గంటలకు జరగబోయే "ఛాత్రోన్ కీ గూంజ్" (ఛాత్రోంకీ గూంజ్?ు విద్యార్థుల గళం) అనే భారీ కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గననున్నారు. ఈ వేదికపై ఆయన దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువతతో నేరు గా సంభాషించారు. చెన్నై పర్యటన ముగిసిన అనంతరం, అక్టోబర్ 12న ఆయన గోవాలో జరగబోయే 'గోయ్ రాఖణ్ యాత్ర' లో పాల్గనడానికి అక్కడికి వెళ్లనున్నారు. ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ చేస్తున్న ఉద్యమం పూర్తిగా ఆమ్ ఆద్మీ పార్టీ హైజాక్ చేసిందనే భావనలో కాంగ్రెస్ ఉంది. శనివారం జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసనల్లో తాము అధికారికంగా పాల్గనడం లేదని కాంగ్రెస్ ముందే ప్రకటించింది. అరవింద్ కేజ్రీవాల్ నేరుగా రంగంలోకి దిగుతున్న ఈ నిరసన వేదికపై ఉండి 'ఆప్'కు మైలేజ్ ఇవ్వడం ఇష్టం లేకనే, రాహుల్ గాంధీ వ్యూహాత్మకంగా ఢిల్లీ ఆంక్షల నుంచి బయటపడి చెన్నై విద్యార్థుల వేదికను ఎంచుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. రాహుల్ గాంధీ నేతఅత్వంలోని 'ఇండియా' కూటమి ఎంపీలు గత మూడు నాలుగు రోజులుగా ఢిల్లీవీధుల్లో, పార్లమెంట్ పరిసరాల్లో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా తీవ్ర నిరసనలు చేశారు. నిన్ననే (అక్టోబర్ 9) కాంగ్రెస్, తఅణమూల్, సమాజ్ వాదీ పార్టీల అగ్రనేతలతో కలిసి రాహుల్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి తమ డిమాండ్ల మెమొరాండం సమర్పించారు. జాతీయ స్థా యిలో తాము చేయాల్సిన నిరసనల రౌండ్ పూర్తి కావడం, ఢిల్లీలో 163 సెక్షన్ ఆంక్షల వల్ల రోడ్డుపైకి వచ్చే అవకాశం లేకపోవడంతో ఆయన తదుపరి రాజకీయ షెడ్యూల్ కోసం తమిళనాడువెళ్లారు.

## కీలక సమయాల్లో రాహుల్ అదఅశ్యం ఎందుకు?

రాజకీయ పోరాటాలు క్లైమాక్స్‌కు చేరినప్పుడు లేదా కీలక సమయాల్లో రాహుల్ గాంధీ ఢిల్లీలో అందుబాటులో ఉండకపోవడం లేదా విదేశాలకు వెళ్లడంపై విపక్షాలు, ముఖ్యంగా బీజేపీ తీవ్రమైన విమర్శలు గుప్పిస్తూ వస్తోంది. ఆయనను ఒక "పార్ట్–టైమ్ పొలిటీషియన్" అని, సీరియస్‌నెస్‌లేని నాయకుడని విమర్శించడానికి ఈ పరిణామాలను రాజకీయ ప్రత్యర్థులు ప్రధాన ఆయుధంగా వాడుకుంటారు. అయితే, ఇలాంటి కీలక సమయాల్లో ఆయన వ్యూహాత్మకంగా వ్యవహరిస్తారని కాంగ్రెస్ వర్గాలు సమర్థిస్తున్నాయి. ఢిల్లీలో జరిగే చాలా నిరసనలు లేదా ఉద్యమాలు ప్రాంతీయ పార్టీల (ఉదాహరణకు ఆమ్ ఆద్మీ పార్టీ లేదా తఅణమూల్ కాంగ్రెస్) చొరవతో జరుగుతుం టాయి. అలాంటి వేదికలపైకి రాహుల్ గాంధీ వెళ్తే, ఆ క్రెడిట్ అంతా సదరు ప్రాంతీయ పార్టీల ఖాతాలోకి వెళ్తుందని కాంగ్రెస్ భావిస్తుంది. అందుకే ఇతర పార్టీల హడావిడి ఎక్కువగా ఉన్నప్పుడు ఆయన వ్యూహాత్మకంగా దూరం పాటిస్తూ, దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ సొంతంగా నిర్వహించే పర్యటనలకు ప్రాధాన్యత ఇస్తుంటారు. నేడు చెన్నైలో జరుగుతున్న విద్యార్థుల సదస్సు కూడా అలాంటిదే. రాహుల్ గాంధీ శైలి సాంప్రదాయ రాజకీయ నాయకుడిలా ఉండదని, ఆయన కేవలం తక్షణ రాజకీయ లాభాలు లేదా ఎన్నికల చుట్టూ తిరిగే ఈవెంట్ల కంటే... దీర్ఘకాలికంగా ప్రజలతో మమేకం కావడానికి ఇష్టపడతారని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతుంటాయి. గతంలో ఆయన చేసిన 'భారత్ జోడో యాత్ర' దీనికి ప్రధాన ఉదాహరణ. ఢిల్లీ రాజకీయాల రొంపి కంటే, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉండటానికే ఆయన ప్రాధాన్యత ఇస్తారనేది కాంగ్రెస్ వాదన. గతంలో పలు కీలక ఎన్నికల ఫలితాల తర్వాత లేదా బడ్జెట్ సమావేశాల వంటి ప్రాధాన్యత కలిగిన సమయాల్లో రాహుల్ గాంధీ హఠాత్తుగా విదేశీ పర్యటనలకు (ఉదాహరణకు ఇటలీ, బ్యాంకాక్ లేదా ధ్యాన శిబిరాలకు) వెళ్లడం పెద్ద చర్చకు దారితీసింది. రాజకీయాల్లో సుదీర్ఘ పోరాటాల తర్వాత మానసిక ప్రశాంతత కోసం, రీఛార్జ్ అవ్వడం కోసం ఆయన ఇలాంటి విరామాలు తీసుకుంటారని కాంగ్రెస్ సమర్థిస్తుంది. కానీ, ఇది ఒక పూర్తి స్థాయి రాజకీయ నాయకుడికి ఉం డాల్సిన లక్షణం కాదని విమర్శకులు తప్పుబడుతుంటారు. రాహుల్ గాంధీ తీసుకునే ఇలాంటి నిర్ణయాలు ఆయనకు "రాజకీయ పరిణతి లేకపోవడానికి నిదర్శనం" అని ప్రత్యర్థులు విమర్శిస్తుంటే, అది ఆయన "ప్రత్యేకమైన రాజకీయ శైలి మరియు దీర్ఘకాలిక వ్యూహం" అని మద్దతుదారు లు వాదిస్తున్నారు. ఏదేమైనా, కీలక సమయాల్లో ఆయన ఢిల్లీలో లేకపోవడం అనేది మీడియాలో మరియు రాజకీయ వర్గాల్లో ఎప్పుడూ పెద్ద చర్చాంశంగానే మారుతోంది.

## వామపక్షాల పరిస్థితి

న్యూఢిల్లీ జంతర్ మంతర్ ఆందోళనల వేళ, కాంగ్రెస్–ఆప్ మధ్య నడుస్తున్న క్రెడిట్ వార్ మధ్య వామపక్షాలు క్షేత్రస్థాయిలో పూర్తి దూకుడును ప్రదర్శిస్తూ నిరసనల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో సహా పలువురు అగ్రనేతల అరెస్టు లు నేడు ఢిల్లీ రాజకీయాల్లో పెను సంచలనంగా మారాయి. కాక్రోచ్? జనతా పార్టీ పిలుపునిచ్చిన ఈ నిరసనకు వామపక్షాల విద్యార్థి, యువజన విభాగాలు (ఎస్ఎఫ్ఐ వంటి సంస్థలు) మొదటి నుండి గట్టి మద్దతుగా నిలిచాయి. కాంగ్రెస్, ఆప్ పార్టీలు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల మైలేజ్ కోసం సోషల్ మీడియాలో, ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో క్రెడిట్ వార్స్ చేసుకుంటుంటే... వామపక్షాలు మాత్రం అవేవీ పట్టించుకోకుండా నేరుగా రోడ్లపైకి వచ్చి పోరాటం చేయడం వైపు మొగ్గు చూ పాయి. జంతర్ మంతర్ వద్దకు మార్చ్ నిర్వహించడానికి కేరళ హౌస్ నుండి బయలుదేరిన కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, సీపీఐ(ఎం) జనరల్ సెక్రటరీ ఎం.ఎ. బేబీ, అగ్రనేత బఅందా కరత్, మాజీ త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, ఎంపీ జాన్ బ్రిట్టాస్‌లను ఢిల్లీ పోలీసులు శనివారం ఉదయం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసిన లెఫ్ట్ నేతలను పోలీసులు ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియం కాంప్లెక్స్‌కు తరలించారు. పోలీసులు తమతో కనీస మర్యాద లేకుండా ప్రవర్తించారని ఎంపీ జాన్ బ్రిట్టాస్ ఆరోపిం చారు. తన అరెస్టుపై స్పందిస్తూ, "న రేంద్ర మోదీ ప్రభుత్వం, సంఘ్ పరివార్ కలిసి ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నా యి. ప్రజల గొంతుకను అణచివేయాలని చూస్తే ప్రజాస్వామ్యానికే ప్రమాదం. ఇలాంటి నిర్బంధాలు హక్కుల కోసం పోరాడే శ్రేణుల సంకల్పాన్ని అణచలేవు" అని ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. ఢిల్లీలో వామపక్ష నేతల అరెస్టులు మరియు ప్రస్తుత పరిణామాలు దేశ రాజకీయాలలో ప్రధానంగా మూడు అంశాలను స్పష్టం చేస్తున్నాయి. జాతీయ రాజకీయాల్లో, ముఖ్యంగా ఉత్తరాదిలో క్ర మంగా ఉనికి కోల్పోతున్న వామపక్షాలు... యువత అజెండాతో నడుస్తున్న ఇలాంటి ప్రజా ఉ ద్యమాలను వాడుకుని మళ్లీ జాతీయ స్థాయిలో తమ రాజకీయ ప్రాధాన్యతను నిరూపించుకోవాలనిచూస్తున్నాయి. పినరయి విజయన్ లాంటి అగ్రనేత నేరుగా ఢిల్లీ వీధుల్లోకి రావడం దీనికి నిదర్శనం. ఢిల్లీలో ఆప్, కాంగ్రెస్ క్రెడిట్ కోసం కొట్టుకుంటుంటే, కేరళలో కాంగ్రెస్ నేతఅత్వంలోని యూడీఎఫ్ మరియు లెఫ్ట్ నేతఅత్వంలోని ఎల్‌డీఎఫ్‌ల మధ్య తీవ్ర శత్రుత్వం ఉంది. ఢిల్లీలో నిరసనలకు యూడీఎఫ్ నేత వి.డి. సతీశన్ కూడా వచ్చి అరెస్ట్ అవ్వడం, ఇప్పుడు పినరయి విజయన్ కూడా అరెస్ట్ అవ్వడం చూస్తుంటే... కూటమి నేతలు ఒకే అంశంపై విడివిడిగా తమ సొంత మైలేజ్ కోసం కేరళ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఢిల్లీ పోలీసులు కేవలం విద్యార్థి నాయకులనే కాకుండా, మాజీ ముఖ్యమంత్రులు, ఎంపీలను కూడా వదలకుండా అరెస్ట్ చేయడం చూస్తుంటే... ఈ నిరసనలు ఉధఅతం కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంతటి కఠినమైన వ్యూహాన్ని అమలు చేస్తుందో అర్థమవుతోంది.

## తృణమూల్, సమాజ్‌వాదీ పార్టీలు

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శనివారం జరుగుతున్న సీజేపీ ఆందోళనల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఢిల్లీ పోలీసులు నాటకీయ పరిణామాల మధ్య అదుపులోకి) తీసుకున్నారు. సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కూడా ఈ వివాదంలో ముందడుగు వేసి సీజేపీకి తన మద్దతును ప్రకటించారు. ఓటర్ల జాబితాల సవరణ లో అక్రమాలు జరిగా యని, దీనివల్లే పశ్చిమ బెంగాల్‌లో తమకు రాజకీయం దెబ్బతిందని మమతా బెనర్జీ గట్టిగా ఆ రోపిస్తున్నారు. ఈ నిరసనల్లో పాల్గనేందుకు ఢిల్లీ వచ్చిన ఆమెను, సౌత్ ఎవెన్యూలోని ఆమె ని వాసం వెలుపల ఢిల్లీ పోలీసులు మరియు సీఆర్‌పీఎఫ్ బలగాలు శనివారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నాయి. మమతా బెనర్జీతో పాటు తఅణమూల్ కాంగ్రెస్ అగ్రనేతలు, ఎంపీలు అయిన డెరెక్ ఓబ్రెయిన్, డోలా సేన్ మరియు మరికొంత మందిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రిజనర్ వ్యాన్ (ఖైదీల వాహనం) లో ఒక గుర్తు తెలియని ప్రాంతానికి తరలించారు్న ఢిల్లీలో 163 సెక్షన్ ఆంక్షల వల్ల రోడ్లపై పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహించడానికి వీలు పడకపోవడంతో, అఖిలేష్ యాదవ్ తన పార్టీ ఎంపీలను అప్రమత్తం చేశారు. రాబోయే పార్లమెంట్ సమావేశాలలో కాంగ్రెస్, తఅణమూల్ కాంగ్రెస్‌లతో కలిసి సంయుక్తంగా ఈ ఓటర్ల తొలగింపు మరి యు కేంద్రం చేపట్టిన అణచివేత చర్యలపై పార్లమెంట్‌ను స్తంభింపజేసేందుకు ఆయన వ్యూహా లు రచిస్తున్నారు.

## బీజేపీకి కలిసొస్తున్న పరిణామాలు

న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనల వేళ విపక్ష 'ఇండియా' కూటమిలో కనిపిస్తున్న అంతర్గత విభేదాలు, క్రెడిట్ వార్ మరియు సమన్వయ లోపం రాజకీయంగా భారతీయ జనతా పార్టీ కి పెద్ద ఎత్తున కలిసివస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవైపు ప్రధాని నరేంద్ర మోదీ నేతఅత్వంలో తాము స్థిరమైన, బలమైన ప్రభుత్వాన్ని నడుపుతున్నామని బీజేపీ ప్రచారం చేసుకుంటుంది. ఇటు విపక్షాల వైపు చూస్తేఒక చిన్న విద్యార్థి ఉద్యమం క్రెడిట్ కోసం కాంగ్రెస్, ఆప్ పార్టీలు కొట్టుకోవడం, రాహుల్ గాంధీ కీలక సమయంలో ఢిల్లీలో లేకపోవడం, కేరళలో కొట్టుకునే లెఫ్ట్–కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో విడివిడిగా నిరసనలు చేయడం వంటి పరిణామాలను బీజేపీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తోంది. "వీరంతా కలిస్తే దేశాన్ని కంగాళీ చేస్తారు" అనే భావనను ఓటర్లలో కల్పించడానికి ఇది బీజేపీకి ఆయుధంగా మారింది. ఢిల్లీలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ తెచ్చిన యువత/విద్యార్థుల అజెండాను తమ వైపు తిప్పుకోవడానికి ఆప్ మరియు కాంగ్రెస్ తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఒకవేళ ఈ రెండు పార్టీలు ఢిల్లీ ఎన్నికల్లో పొత్తు పెట్టుకోకుండా, ఈ క్రెడిట్ వార్ కారణంగా విడివిడిగా పోటీ చేస్తే... ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలిపోయి, ఢిల్లీలో బలపడాలని చూస్తున్న బీజేపీకి నేరుగా లబ్ధి చేకూరుతుంది. విపక్షాలు లేవనెత్తిన 'ఓటర్ల జాబితా అక్రమా లు', ఎన్నికల కమిషన్ సంస్కరణలు అనేవి చాలా కీలకమైన జాతీయ అంశాలు. అయితే, విప క్షాల మధ్య సిద్ధాంతపరమైన పోరాటం కంటే "క్రెడిట్ ఎవరిది?" అనే వివాదమే మీడియాలో హైలైట్ అవుతోంది. దీనివల్ల అసలు సమస్య పక్కకు పోయి, విపక్షాల వ్యక్తిగత విభేదాలే చర్చనీయాంశంగా మారడం కేంద్ర ప్రభుత్వానికి (బీజేపీకి) పెద్ద ఊరటనిస్తోంది. కేరళలో కాంగ్రెస్–లెఫ్ట్ శత్రువులు, ఢిల్లీ మరియు పంజాబ్‌లో ఆప్–కాంగ్రెస్ ప్రత్యర్థులు, పశ్చిమ బెంగాల్‌లో తఅణ మూల్–లెఫ్ట్–కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ ఉంది. ఢిల్లీ నిరసనల వేదికపై మమతా బెనర్జీ, పినర యి విజయన్, కేజ్రీవాల్, రాహుల్ గాంధీలు ఉమ్మడి వ్యూహం లేకుండా విడివిడిగా రంగంలోకి దిగడం వల్ల... ఈ కూటమి కేవలం 'ఎన్నికల పొత్తు' కోసమే తప్ప, వీరి మధ్య ఎలాంటి నిజాయితీ లేదని దేశవ్యాప్తంగా ప్రచారం చేయడానికి బీజేపీకి సులువవుతోంది. విపక్షాలు లేవనెత్తిన అంశంలో బలం ఉన్నప్పటికీ, దానిని ఒక ఉమ్మడి శక్తిగా మార్చడంలో వారు విఫలమవుతున్నారు. విపక్షాల మధ్య ఉన్న ఈ సమన్వయ లోపం మరియు మైలేజ్ రాజకీయాలు అటు కేంద్రంలో, ఇటు రాబోయే రాష్ట్ర ఎన్నికల్లో తమ విజయానికి మరింత మార్గం సుగమం చేస్తున్నాయని బీజేపీ శ్రేణులు విశ్వసిస్తున్నాయి.



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

ఆదివారం 11-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 172 రూ॥ 6.00







- Government Acts Strategically
- **Protest Caught in the Crossfire of a Credit War**
- **Key Leaders Arrested Across Locations**
- **Jantar Mantar Turns into a Fortress**
- **Battle for Dominance Between Congress and AAP**
- **Rahul Appears in Chennai on the Crucial 10th!**
- **Volatile Relations Between Congress and CPM in Kerala**
- **Hodgepodge Politics Within the INDIA Alliance**
- **Restricted to Press Meets and Social Media Due to Government's Firm Stance**

# Government Thwarts 'Cockroach' Strategy




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


**NetiDhathri ,Hyderabad :** It is true that the massive protest planned by the 'Cockroach Janata Party' in New Delhi for October 10th generated intense nationwide anticipation. However, drawing from past experiences, the Centre remained vigilant and strictly implemented a counter-strategy, effectively gaining the upper hand. Delhi's borders and central areas were transformed into a fortress, guarded by over 43,000 police and paramilitary personnel. Barbed wire fences were erected on the roads. Despite the 'Cockroach Party' cadres declaring their resolve to protest peacefully regardless of arrests, the initiative does not appear to have achieved significant success. Notably, a counter-rally was held at Janpath by another group under the banner of 'Lal Hit Janata Party' in opposition to these protests! Meanwhile, reports and videos claiming that thousands of people were flocking to Jantar Mantar with saffron flags went viral on social media. It later turned out that these reports were fake. Bajrang Dal officially announced that it was neither mobilizing cadres to oppose the protest nor gathering at Jantar Mantar. The organization clarified via Twitter (X) that some individuals were deliberately spreading misinformation. The videos circulating on social media, which appear to show rallies with saffron flags, are not recent; they are old clips—depicting events such as West Bengal election victory celebrations, Chhatrapati Shivaji Maharaj's coronation anniversary (at Raigad Fort), and past bike rallies—that were misrepresented and circulated as current footage. Strict restrictions under Section 163 of the BNS (formerly Section 144 of the CrPC) are currently in force at Jantar Mantar and surrounding areas in Central Delhi. Police have not granted permission for any protests or large gatherings. Over 43,000 personnel from the Delhi Police and paramilitary forces (CAPF) have taken full control of the Jantar Mantar Road and Janpath areas, erecting extensive barricades and concertina wire fencing. Anyone attempting to stage a protest is being immediately detained.

**Core Demand and Background of the Protest**

Alleging irregularities in the revision of voter lists—specifically the removal of names of lakhs of voters—the 'Cockroach Janata Party' is demanding the immediate resignation of Chief Election Commissioner Gyanesh Kumar and calling for electoral reforms. The party was launched in May 2026 by a young man named Abhijit Deepke as a satirical social media campaign, initially in response to certain remarks made by the Chief Justice of the Supreme Court regarding unemployed youth. It gradually evolved into a major movement with the support of youth and students across the country. Protests organized by the group last July had previously forced the then Education Minister to resign.

**Widespread Arrests**

Delhi Police detained the party's founder, Abhijit Deepke, along with representatives Sourav Das and Ashutosh Ramka, immediately after they arrived at Delhi airport on a flight from Mumbai. Police have also detained over 500 protesters across various parts of Delhi as they were making their way to Jantar Mantar to stage a protest. Party sources state that approximately 10,000 activists traveling to Delhi from various states across the country have been taken into preventive custody. The Delhi Police denied permission for the demonstration, citing a failure to comply with the rule requiring applications for protests at Jantar Mantar to be submitted at least 10 days in advance. Currently, Section 163 of the BNS (formerly Section 144) is in force in Delhi for security reasons. To prevent protesters from reaching the city, the Railways temporarily cancelled over 250 mail and express trains scheduled to arrive at the New Delhi and Hazrat Nizamuddin railway stations. Police ordered the closure of entry and exit gates at more than 45 to 50 major metro stations across Delhi. Mobile internet services were suspended from Friday night until Saturday night within a 4-kilometer radius of the protest site in Central Delhi. Responding to the complete closure of metro stations and train services, the Supreme Court remarked, "Do not use a sledgehammer to kill a fly," and clarified that metro stations should not be completely shut down, urging that some services remain operational to avoid inconveniencing the public.

**Kejriwal's Outrage**

Aam Aadmi Party (AAP) National Convener Arvind Kejriwal is set to directly participate in these protests. He reacted strongly to the arrests of CJP (Cockroach Janata Party) leaders. Kejriwal officially announced on Friday that he would personally participate, along with his family, in the protest demonstration scheduled at Jantar Mantar on Saturday (October 10). He called upon the youth to participate in large numbers to safeguard democracy in the country. Following his announcement to join the protests, AAP sources alleged that the Delhi Police surrounded his residence as a precautionary measure, effectively turning his home into a fortress and imposing restrictions. Political circles are abuzz with speculation that the Delhi Police are placing him under house arrest or imposing strict curbs to prevent him from reaching the protest venue.

**Congress Support**

The Congress party, led by Rahul Gandhi, has announced its full support for the Cockroach Janata Party's protests. Rahul Gandhi strongly condemned the arrest of CJP leaders at the airport. The Delhi Police adopted strategic measures to prevent Congress cadres from mobilizing in large numbers at Jantar Mantar. On Saturday morning, police took key Congress leaders and Youth Congress office-bearers in Delhi into preventive custody or placed them under house arrest at their residences. With the police having completely cordoned off the Jantar Mantar area, some Congress and Youth Congress activists gathered in groups near Parliament Street and attempted to stage a protest by raising anti-government slogans; however, security forces deployed there immediately detained them and moved them away in police vehicles. Citing the heavy restrictions on the roads, the Congress top leadership announced that they would jointly fight—on behalf of the opposition 'INDIA' alliance—against the irregularities in the voters' list and the conduct of the Election Commission during the upcoming Parliament session, and would firmly hold the government accountable.

**Credit War Between Congress and AAP**

A fierce political rift and a "credit war" (competition for political mileage) are unfolding between the Congress and the Aam Aadmi Party (AAP) regarding the protests organized by the 'Cockroach Janata Party' (CJP) at Jantar Mantar. Although both parties outwardly appear to support the protests, an internal struggle is playing out on the ground over who should lead the movement. AAP and Left parties openly declared their support for the protests called by the CJP for October 10. In contrast, the Congress party kept its distance from this joint platform and instead called for separate national-level protests. Last July (during the NEET paper leak controversy), the CJP led protests at Jantar Mantar that lasted for a month. However, at the height of that movement, Rahul Gandhi and Akhilesh Yadav suddenly organized a march towards the Prime Minister's residence. AAP expressed strong displeasure over this move. Delhi Chief Minister Atishi publicly alleged at the time that Congress had hijacked the credit and media attention of the students' month-long peaceful protest for its own political gain. Internally, the Congress believes that the Aam Aadmi Party is behind the CJP's protests and strategies, viewing it as a proxy movement orchestrated by AAP. Congress leader Ritham Singh lashed out at CJP co-convener Ashutosh Ranka for refusing to meet Congress representatives during a recent tour of the Northeastern states. He openly criticized the CJP leaders, alleging that they were avoiding the Congress "at the behest of AAP." Even when the Supreme Court recently quashed the FIRs filed against the protesters, factions supporting the Congress and the CJP engaged in a social media spat, each claiming credit for the outcome. With the upcoming Delhi Assembly elections in mind, both parties are vying to prove that they are the ones leading the 'CJP' movement, which enjoys the backing of youth and students. Although both Rahul Gandhi and Kejriwal are fiercely criticizing the central government, there is intense internal rivalry between them over who can capture the youth agenda. AAP leaders allege that while they have stood by the struggle of students and the unemployed from the very beginning, the Congress is unable to cope with the fact that Arvind Kejriwal himself is taking to the streets. The AAP lashed out at the Congress IT cell, accusing it of attempting to hijack hashtags related to the CJP protests on social media. Meanwhile, Delhi Congress leaders mocked Arvind Kejriwal, noting that while Delhi Police arrested the CJP leaders who called for the protests right at the airport, Kejriwal limited himself to merely posting tweets. "Kejriwal spoke of participating in protests only for photo-ops and political drama; he has no genuine intention to fight," the Congress criticized. Although both parties are partners in the 'INDIA' alliance against the BJP at the national level, a fierce battle for credit has erupted in the run-up to the upcoming Delhi Assembly elections. It is noteworthy that no Aam Aadmi Party (AAP) MPs participated in the delegation of opposition MPs that met President Droupadi Murmu under Rahul Gandhi's leadership on Friday. Reports suggest the primary reason for this was AAP's perception that the Congress was attempting to claim sole credit. Since morning, supporters of both AAP and Congress have been trading barbs on X (formerly Twitter). While AAP cadres are sharing old videos to highlight how the Congress appropriated credit for the NEET protests held last July, Congress activists are trending clips of Rahul Gandhi speaking about unemployment in Parliament. With the police deploying heavy security in Delhi and preemptively detaining local leaders from both parties to prevent them from reaching Jantar Mantar, this battle for credit is currently playing out more in press conferences and on social media platforms than on the streets. It is evident that Delhi's AAP and Congress leaders are focusing more on who will reap the political mileage from this youth movement than on the actual fight against their common adversary, the Central Government.

**Rahul in Chennai!**

Rahul Gandhi is set to participate in a massive event titled "Chhatron Ki Goonj" (Voice of Students) at Island Grounds in Chennai on the 10th at 5:00 PM. At this venue, he will interact directly with students and youth from across the country. Following his Chennai visit, he will travel to Goa on October 12 to participate in the 'Goy Rakhan Yatra'. The Congress party holds the view that the Aam Aadmi Party (AAP) has completely hijacked the agitation being conducted in Delhi. The Congress had already announced that it would not officially participate in the protests scheduled for Saturday at Jantar Mantar. Analysts believe that Rahul Gandhi strategically chose the student event in Chennai—thereby avoiding the Delhi protests—because he did not wish to provide political mileage to the AAP by sharing a platform where Arvind Kejriwal is directly involved. For the past three or four days, MPs from the Rahul Gandhi-led 'INDIA' bloc have staged intense protests against CEC Gyanesh Kumar on the streets of Delhi and in the vicinity of Parliament. Just yesterday (October 9), Rahul, alongside top leaders from the Congress, Trinamool, and Samajwadi Party, met President Droupadi Murmu and submitted a memorandum of their demands. Having completed the scheduled round of national-level protests—and unable to take to the streets in Delhi due to Section 163 restrictions—he traveled to Tamil Nadu for his next political engagement.

**Why does Rahul disappear at crucial moments?**

Opposition parties, particularly the BJP, have frequently criticized Rahul Gandhi for being unavailable in Delhi or traveling abroad when political struggles reach a climax or during critical junctures. Political rivals use these instances as ammunition to label him a "part-time politician" and a leader lacking seriousness. However, Congress circles defend his actions, maintaining that he acts strategically during such times. Many protests or movements in Delhi are spearheaded by regional parties (such as the Aam Aadmi Party or Trinamool Congress); the Congress believes that if Rahul Gandhi were to participate in such forums, the entire credit for the initiative would go to those regional parties. That is why, when other parties are creating a buzz, he strategically keeps his distance and prioritizes tours organized independently by the Congress in various states across the country. The student conference taking place in Chennai today is one such event. Sources close to him say that Rahul Gandhi's style differs from that of a traditional politician; he prefers long-term engagement with the people over events centered merely on immediate political gains or elections. The 'Bharat Jodo Yatra' he undertook in the past is a prime example of this. The Congress maintains that he prioritizes being among the people at the grassroots level over the mire of Delhi politics. In the past, his sudden trips abroad—such as visits to Italy, Bangkok, or meditation retreats—following key election results or during crucial periods like budget sessions, sparked significant debate. The Congress defends these breaks, stating that he takes them to find mental peace and recharge after prolonged political struggles. However, critics argue that such behavior is not befitting of a full-fledged politician. While opponents cite these decisions as evidence of his "lack of political maturity," supporters argue that they reflect his "distinct political style and long-term strategy." In any case, his absence from Delhi at crucial times consistently becomes a major topic of discussion in media and political circles.

**The Situation of the Left Parties**

Amidst the protests at Jantar Mantar in New Delhi and the ongoing "credit war" between the Congress and the AAP, the Left parties are playing a pivotal role by demonstrating great assertiveness on the ground. The arrest of several top leaders—including former Kerala Chief Minister Pinarayi Vijayan—has created a major stir in Delhi's political landscape. Left-wing student and youth wings (such as the SFI) have stood firmly in support of this protest—called for by the 'Cockroach Janata Party'—right from the beginning. While the Congress and AAP engage in credit wars on social media and in press conferences to gain mileage for the Delhi Assembly elections, the Left parties have chosen to ignore such distractions and focus on taking the struggle directly to the streets. On Saturday morning, Delhi Police detained former Kerala Chief Minister Pinarayi Vijayan, CPI(M) General Secretary M.A. Baby, senior leader Brinda Karat, former Tripura Chief Minister Manik Sarkar, and MP John Brittas as they set out from Kerala House to march to Jantar Mantar. The detained Left leaders were subsequently shifted to the Chhatrasal Stadium complex in Delhi. MP John Brittas alleged that the police treated them without even basic courtesy. Reacting to his arrest, he lashed out on Twitter, stating, "The Narendra Modi government and the Sangh Parivar are together trampling upon the democratic rights of the people. Attempting to suppress the people's voice poses a threat to democracy itself. Such repressive measures cannot break the resolve of those fighting for their rights." The arrests of Left leaders in Delhi and the unfolding events highlight three key aspects of national politics. The Left parties—which have been gradually losing their footprint in national politics, particularly in the North—are seeking to regain their political relevance at the national level by leveraging such people's movements driven by a youth-centric agenda. The fact that a top leader like Pinarayi Vijayan has personally taken to the streets of Delhi is a testament to this. While the AAP and Congress are vying for credit in Delhi, there is intense hostility between the Congress-led UDF and the Left-led LDF in Kerala. Regarding the protests in Delhi, UDF leader V.D. Observing how Satheesan has been arrested and now Pinarayi Vijayan faces the same fate, it is evident that alliance leaders are attempting to woo Kerala voters individually over the same issue, each seeking to gain political mileage. The fact that the Delhi Police are arresting not only student leaders but also former Chief Ministers and MPs underscores the stern strategy the Central Government is employing to prevent these protests from escalating.

**Trinamool and Samajwadi Parties**

Amidst the protests organized by the Trinamool Congress (TMC) at Delhi's Jantar Mantar on Saturday, Delhi Police took West Bengal Chief Minister Mamata Banerjee into custody following dramatic developm ents. Samajwadi Party leader Akhilesh Yadav also stepped into the fray, declaring his support for the TMC. Mamata Banerjee has strongly alleged that irregula rities in the revision of voter lists have adversely affect ed her party's political prospects in West Bengal. She had arrived in Delhi to participate in these protests but was detained by Delhi Police and CRPF personnel outside her South Avenue residence on Saturday after noon. Along with Mamata Banerjee, senior Trinamool Congress leaders and MPs—including Derek O'Brien and Dola Sen—were also detained and transpo rted to an undisclosed location in a prisoner van. Due to the impo sition of Section 163 restrictions in Delhi, which preve nted large-scale street demonstrations, Akhilesh Yadav alerted his party's MPs. He is now formulating strategies to join forces with the Congress and Trinamool Congress during the upcoming parliamentary session to disrupt proceedings in protest against the voter deletions and the repressive measures undertaken by the Centre.

**Developments Favouring the BJP**

Political analysts believe that the internal rifts, credit wars, and lack of coordination within the opposition 'INDIA' alliance—amidst ongoing protests at Jantar Mantar in New Delhi—are working significantly to the Bharatiya Janata Party's (BJP) political advantage. On one hand, the BJP campaigns on the narrative that it runs a stable and strong government under the leadership of Prime Minister Narendra Modi. On the other, the BJP is effectively highlighting opposition shortcomings to the public: the Congress and AAP squabbling over credit for a minor student movement, Rahul Gandhi's absence from Delhi during a crucial period, and Left and Congress leaders—who clash in Kerala—staging separate protests in Delhi. These issues have become a potent weapon for the BJP to instill the perception among voters that "if they all come together, they will plunge the country into chaos."

Assembly elections are due soon in Delhi. Against this backdrop, the AAP and Congress are fiercely competing to appropriate the youth and student agenda. If these two parties fail to form an alliance and contest separately due to this credit war, the anti-incumbency vote will split, directly benefiting the BJP as it seeks to strengthen its position in Delhi. Issues raised by the opposition, such as irregularities in voter lists and the need for Election Commission reforms, remain critical national matters. However, the media is highlighting the "who gets the credit?" dispute rather than any ideological battle among the opposition parties. This shift in focus—where the core issue is sidelined in favor of the opposition's personal rifts—offers significant relief to the central government (BJP). There is intense rivalry among these parties: the Congress and the Left are adversaries in Kerala; the AAP and the Congress are opponents in Delhi and Punjab; and the Trinamool, the Left, and the Congress are locked in fierce competition in West Bengal. The fact that leaders like Mamata Banerjee, Pinarayi Vijayan, Kejriwal, and Rahul Gandhi have acted independently—without a unified strategy—on the platform of the Delhi protests makes it easy for the BJP to propagate the narrative that this alliance is merely for electoral convenience and lacks genuine sincerity. Although the issue raised by the opposition holds merit, they are failing to transform it into a united force. BJP cadres believe that this lack of coordination and the pursuit of political mileage by the opposition are further paving the way for their victory, both at the Centre and in the upcoming state elections.



# నేటిధాత్రి®
22ND ANNIVERSARY
తెలుగు వార్త పత్రిక



ఆదివారం 11-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 172 రూ॥ 6.00




- ఎంగిలిపూల బతుకమ్మతో తొమ్మిది రోజుల వేడుకలకు శ్రీకారం
- తంగేడు, గునుగు పూలతో ప్రకృతి మాతకు నీరాజనం
- ఆడపడుచుల ఆటపాటలతో పల్లెలు, పట్టణాల్లో పండుగ శోభ
- అక్టోబర్ 18న హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ వేడుకలు

# పూల సింగిడి..

## తెలంగాణలో బతుకమ్మ సంబురాల సందడి!

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు శనివారం శ్రీకారం చుట్టారు. ఎంగిలిపూల బతుకమ్మతో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల పూల పండుగ ప్రారంభమైంది. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ, ఆడపడుచులంతా ఒక్కచోట చేరి ఆటపాటలతో సంబరాలు జరుపుకునే ఈ వేడుక తెలంగాణ ప్రత్యేకతను మరోసారి చాటిచెబుతోంది. గ్రామాల నుంచి పట్టణాల వరకు బతుకమ్మ సందడి నెలకొంది.

### పూలతో పేర్చిన బతుకమ్మ.. ప్రకృతికి అర్చన

వర్షాకాలంలో ప్రకృతిలో సహజంగా లభించే తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చుతారు. వరుసలుగా పూలను అమర్చి, పైభాగంలో గౌరమ్మను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం వేళ మహిళలు, యువతులు బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ జానపద గీతాలు ఆలపిస్తూ కోలాటాలు, ఆటపాటలతో సందడి చేస్తారు.

### తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక

బతుకమ్మ పండుగ కేవలం పూల వేడుక మాత్రమే కాదు. తెలంగాణ ప్రజల జీవన విధానం, మహిళల ఐక్యత, ఆత్మగౌరవం, కుటుంబ అనుబంధాలు, ప్రకృతితో మానవాళికి ఉన్న సంబంధానికి ప్రతీక. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని మహిళలు నేటి తరానికి అందిస్తూ సంస్కృతీ వారసత్వాన్ని కాపాడుతున్నారు. పల్లెల్లో సామూహికంగా నిర్వహించే వేడుకలు ప్రజల మధ్య ఆత్మీయతను మరింత పెంచుతున్నాయి.

### రోజుకో బతుకమ్మ.. ప్రత్యేక నైవేద్యం

తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల్లో ప్రతిరోజూ ప్రత్యేకమైన సంప్రదాయాలు, నైవేద్యాలు ఉంటాయి. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మకు నువ్వులు, బియ్యంపిండి, నూకలు లేదా బియ్యం, బెల్లంతో తయారు చేసిన నైవేద్యాలను సమర్పించడం ఆనవాయితీ. ప్రాంతీయ సంప్రదాయాలు, కుటుంబ ఆచారాలను బట్టి నైవేద్యాల్లో మార్పులు ఉంటాయి.

### 18న సద్దుల బతుకమ్మ వేడుకలు

రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 10 నుంచి 18 వరకు బతుకమ్మ సంబరాలు కొనసాగనున్నాయి. చివరి రోజైన సద్దుల బతుకమ్మను హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టింది. అమరవీరుల స్మారక కేంద్రం నుంచి ట్యాంక్‌బండ్ వరకు మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా వెళ్లేలా కార్యక్రమాన్ని రూపొందించారు. సంప్రదాయ కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

### ప్రకృతి పరిరక్షణకు పండుగ సందేశం

బతుకమ్మ వేడుకలు ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యాన్ని కూడా గుర్తుచేస్తాయి. స్థానికంగా లభించే పూలతో బతుకమ్మలను పేర్చి, నీటి వనరుల వద్ద సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేయడం ఈ పండుగలో భాగం. చెరువులు, కుంటల వద్ద నిమజ్జనం చేసే సమయంలో భద్రతా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. పర్యావరణానికి హాని కలగకుండా వేడుకలు నిర్వహించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. పూల పరిమళాలు, జానపద గీతాలు, సంప్రదాయ వస్త్రధారణ, సామూహిక సంబరాలతో తెలంగాణలో బతుకమ్మ పండుగ కళకళలాడుతోంది.



మహిళల ఐక్యతను, తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే ఈ పూల పండుగ రాష్ట్ర ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.

# రైతన్నపై ఎమ్మార్వో అహంకారం!

- "నువ్వింకా బతికే ఉన్నావా.. పురుగుల మందు తాగలేదా?"
- రైతును హేళన చేసిన గజ్వేల్ ఎమ్మార్వో స్వామి.. నెట్టింట వైరల్‌గా మారిన వీడియో
- అధికారిపై కేటీఆర్ ఆగ్రహం.. చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి డిమాండ్

హైదరాబాద్, నేటిధాత్రి:
వ్యవసాయ భూమి సమస్యను పరిష్కరించాలని కార్యాలయానికి వచ్చిన రైతన్నను గజ్వేల్ ఎమ్మార్వో స్వామి హేళనగా మాట్లాడిన ఘటన తీవ్ర వివాదానికి దారితీసింది. "నువ్వింకా బతికే ఉన్నావా.. పురుగుల మందు తాగలేదా?" అంటూ నవ్వుతూ అవహేళన చేసినట్లు ఉన్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తన పరిస్థితి చూసి నవ్వు వస్తోందా అని రైతు ప్రశ్నించగా.. "అవును వస్తది.. బరాబర్ వస్తది" అంటూ అధికారి సమాధానం ఇచ్చినట్లు వీడియోలో కనిపిస్తోంది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అన్నదాత పట్ల ఇదేనా తీరు?

దేశానికి అన్నం పెట్టే రైతు తన భూమి సమస్య పరిష్కారం కోసం అధికారిని ఆశ్రయిస్తే.. అతడి బాధను అర్థం చేసుకోవాల్సింది పోయి అవహేళన చేయడం ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న అధికారి ఒక రైతు పట్ల ఇంత నిర్లక్ష్యంగా, అవమానకరంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రైతు పట్ల ఎమ్మార్వో ప్రవర్తించిన తీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ఈ ఘటనపై స్పందించి



సదరు అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### రెవెన్యూ యంత్రాంగంపై విమర్శలు

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం, రెవెన్యూ యంత్రాంగం అనుసరిస్తున్న వైఖరికి ఈ ఘటన నిదర్శనమని బీఆర్ఎస్ విమర్శించింది. వ్యవసాయ భూమే జీవనాధారంగా ఉన్న రైతు.. తన భూమికి సంబంధించిన సమస్యతో అధికారిని ఆశ్రయిస్తే,అతడి ఆవేదనను ఆలకించి పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికా రులపై ఉంటుందని పేర్కొంది. అలాంటి పరిస్థితుల్లో రైతును కించపరిచేలా మాట్లాడటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.ఈ వ్యవహారంపై సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఘటనపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో, సంబంధిత అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# ఎల్‌నినోపై సీఎం అలర్ట్!

- కొవిడ్ తరహాలో కార్యాచరణ ప్రణాళికకు ఆదేశం
- తాగునీరు, సాగునీరు, విద్యుత్ సంక్షోభంపై ముందస్తు సమీక్ష
- చుక్క నీరు వృథా కావొద్దు.. అవసరమైతే విద్యుత్ కొనుగోలుకు సిద్ధం

హైదరాబాద్, నేటిధాత్రి:
ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే గుర్తించి, పకడ్బందీ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కొవిడ్ సంక్షోభాన్ని ఎదుర్కొన్న తరహాలోనే ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని స్పష్టం చేశారు. ఈ ఏడాది జూన్ వరకు నీరు, వ్యవసాయం, విద్యుత్ అవసరాలకు ఇబ్బం దులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

### కొవిడ్ తరహాలో కార్యాచరణ

ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని సీఎం పేర్కొన్నారు. సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు శాఖలవారీగా బాధ్యతలు నిర్దేశించి, సమన్వయంతో



పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రతి కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని స్పష్టం చేశారు.

### విద్యుత్ కొనుగోలుకు సిద్ధం

ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ అవసరాలు, సరఫరాపై ఒత్తిడి పెరిగే అవకాశాలున్నాయని సీఎం హెచ్చరించారు. అవసరమైతే విద్యుత్ కొనుగోలుకు ఎంత ఖర్చు చేసేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అయితే మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్‌పై ఆధారపడే పనులను సాధ్యమైనంత వరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.

### చుక్క నీరు వృథా కావొద్దు

రానున్న రోజుల్లో తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రం కాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. చుక్క నీరు కూడా వృథా కాకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. నీటి లభ్యత, వ్యవసాయ అవసరాలు, విద్యుత్ వినియోగాన్ని పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ముందస్తు అంచనాలతో నీటి వనరులను సమర్థంగా వినియోగించుకునేలా కార్యాచరణ ఉండాలని సూచించారు.

### ప్రజల్లో విస్తృత అవగాహన

ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల తలెత్తే సమస్యలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. సినిమా, ప్రసార మాధ్యమాలు, కళాజాతలు సహా వివిధ మార్గాలను ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలను భాగస్వాములను చేస్తూ నీరు, విద్యుత్ పొదుపుపై చైతన్యం కల్పించాలన్నారు. రాబోయే సవాళ్లను ముందుగానే గుర్తించి, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

# రేడియల్ రోడ్ టెండర్లలో రూ.3,296 కోట్ల కుంభకోణం!



- సీఎం రేవంత్‌కు కేటీఆర్ లేఖ.. టెండర్లు రద్దు చేయాలని డిమాండ్
- రూ.600 కోట్ల నష్టం ఆరోపణపై సమగ్ర విచారణకు పట్టు
- టెండర్లపై శ్వేతపత్రం విడుదల చేయాలి.. కాగ్‌తో ప్రత్యేక ఆడిట్ జరిపించాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
రేడియల్ రోడ్--2 టెండర్లలో రూ.3,296 కోట్ల కుంభకోణం జరిగిందంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ టెండర్ల ప్రక్రియపై అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వెంటనే టెండర్లను రద్దు చేయాలని, పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.

### టెండర్ల వివరాలు బహిర్గతం చేయాలి

రేడియల్ రోడ్--2 టెండర్లకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించాలని కేటీఆర్ కోరారు. సాంకేతిక మూల్యాంకన నివేదికను విడుదల చేయడంతోపాటు, అనర్హతకు గురైన ప్రతి బిడ్డర్ విషయంలో నిర్దిష్ట కారణాలను తెలియజేయాలని పేర్కొన్నారు. మూడు ప్యాకేజీల ఆర్థిక వివరాలు, అంచనా వ్యయాలు, తుది కేటాయింపు విలువలు, అర్హత సాధించిన బిడ్డర్ల ఆర్థిక బిడ్ల వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

### రూ.600 కోట్ల నష్టంపై విచారణ

టెండర్లలో రూ.600 కోట్ల ఆర్థిక నష్టం జరిగిందన్న ఆరోపణపై సమగ్ర విచారణ జరిపించాలని కేటీఆర్ కోరారు. ధరల వ్యత్యాసాలు, బిడ్ల వివరాలు, తుది కేటాయింపులపై పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని లేఖలో పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియపై అనుమానాలకు తావులేకుండా ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### భారీ కాంట్రాక్టులపై ప్రత్యేక ఆడిట్

గత మూడేళ్లలో చేపట్టిన భారీ కాంట్రాక్టులపై కాగ్‌తో ప్రత్యేక ఆడిట్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేటీఆర్ సూచించారు. హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ పరిధిలో రూ.100 కోట్లకు పైబడిన కాంట్రాక్టులన్నింటినీ ఆడిట్ చేయించాలని కోరారు. రేడియల్ రోడ్--2 టెండర్లకు సంబంధించిన అన్ని వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### పారదర్శకతకు స్పష్టమైన నిబంధనలు

టెండర్ల ప్రక్రియలో పారదర్శకత పెంచేందుకు స్పష్టమైన నిబంధనలు అమలు చేయాలని కేటీఆర్ కోరారు. సాంకేతిక అర్హతలపై నిర్ణయాలు తీసుకునే విధానం, బిడ్డర్లకు వివరణ ఇచ్చే అవకాశం, సాంకేతిక ఫలితాలు ప్రకటించిన తర్వాత ఆర్థిక బిడ్లు తెరవడానికి అనుసరించాల్సిన వ్యవధిపై స్పష్టత ఉండాలని సూచించారు. టెండర్లపై వస్తున్న ఆరోపణలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ప్రజాధనానికి సంబంధించిన ప్రతి అంశాన్ని బహిర్గతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

# తిరుమలలో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు!

## అక్టోబరు 12 నుంచి 20 వరకు వైభవంగా ఉత్సవాలు

- 16న గరుడ వాహనం.. 19న స్వర్ణరథం.. 20న చక్రస్నానం
- 11న అంకురార్పణంతో ఉత్సవాలకు శ్రీకారం



తిరుమల, నేటిధాత్రి:
తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు అక్టోబరు 11న అంకురార్పణం చేయనున్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం, రాత్రి స్వామివారు వివిధ వాహనాలపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. అక్టోబరు 16న గరుడ వాహనం, 17న పుష్పక విమానం, 19న స్వర్ణరథం, 20న చక్రస్నానం ప్రధాన ఘట్టాలుగా నిలవనున్నాయి.

### అధికమాసంలో ప్రత్యేక ఉత్సవాలు

చాంద్రమానం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అధికమాసం వస్తుంది. ఇలాంటి సందర్భాల్లో భాద్రపద మాసంలో వార్షిక బ్రహ్మోత్సవాలు, ఆశ్వయుజ మాసంలోని దసరా నవరాత్రుల్లో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, ధ్వజావరోహణం ఉండవు. ఉదయం వాహనసేవలు సాధారణంగా 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి వాహనసేవలు 7 నుంచి 9 గంటల వరకు జరుగుతాయి. గరుడ వాహనసేవ మాత్రం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 11.30 గంటల వరకు నిర్వహించనున్నారు.





### వాహనసేవల పూర్తి వివరాలు

- అక్టోబరు 11: అంకురార్పణం - రాత్రి 7 నుంచి 9 గంటల వరకు.
- అక్టోబరు 12: బంగారు తిరుచ్చి ఉత్సవం - ఉదయం 9 గంటలకు; పెద్దశేష వాహనం - రాత్రి 7 గంటలకు.
- అక్టోబరు 13: చిన్నశేష వాహనం - ఉదయం 8 గంటలకు; హంస వాహనం - రాత్రి 7 గంటలకు.
- అక్టోబరు 14: సింహ వాహనం - ఉదయం 8 గంటలకు; ముత్యపుపందిరి వాహనం - రాత్రి 7 గంటలకు.
- అక్టోబరు 15: కల్పవృక్ష వాహనం - ఉదయం 8 గంటలకు; సర్వభూపాల వాహనం - రాత్రి 7 గంటలకు.
- అక్టోబరు 16: మోహినీ అవతారం - ఉదయం 8 గంటలకు; గరుడ వాహనం - సాయంత్రం 6.30 గంటలకు.
- అక్టోబరు 17: హనుమంత వాహనం - ఉదయం 8 గంటలకు; పుష్పక విమానం - సాయంత్రం 4 గంటలకు; గజ వాహనం - రాత్రి 7 గంటలకు.
- అక్టోబరు 18: సూర్యప్రభ వాహనం - ఉదయం 8 గంటలకు; చంద్రప్రభ వాహనం - రాత్రి 7 గంటలకు.
- అక్టోబరు 19: స్వర్ణరథం - ఉదయం 7 గంటలకు; అశ్వ వాహనం - రాత్రి 7 గంటలకు.
- అక్టోబరు 20: చక్రస్నానం - ఉదయం 6 గంటలకు.

### భక్తులకు కనులపండువగా వాహనసేవలు

తొమ్మిది రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో వివిధ వాహనాలపై శ్రీవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. గరుడ వాహనం, పుష్పక విమానం, స్వర్ణరథం, చక్రస్నానం వంటి ముఖ్య ఘట్టాల సందర్భంగా తిరుమలలో ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుంది. శ్రీవారి వాహనసేవలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు సంబంధిత సమయాలను గమనించి తమ తిరుమల యాత్రను ప్రణాళిక చేసుకోవచ్చు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

# బతుకమ్మ పండుగ

- జిల్లా ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు.
- ప్రకృతిని ఆరాధిస్తూ, ఆడపడుచుల ఆత్మీయతను చాటే పూల పండుగ బతుకమ్మ.
- బతుకమ్మ నిమజ్జనంసమయంలో తగిన భద్రతా జాగ్రత్తలు పాటించాలి: జిల్లా కలెక్టర్



భూపాలపల్లి నేటిధాత్రి :
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవానికి, ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించి, అందంగా బతుకమ్మలను పేర్చి చిన్నా,పెద్ద తేడాలేకుండా మహిళలు ఆటపాటలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, మహిళల ఆత్మగౌరవం, ఐక్యత, కుటుంబ అనుబంధాలు, ప్రకృతితో మానవాళికి ఉన్న విడదీయలేని అనుబంధాలకు నిదర్శనమని పేర్కొన్నారు.

తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని, జిల్లా మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

బతుకమ్మ వేడుకల అనంతరం గోదావరితో పాటు చెరువులు, కుంటలు, వాగుల వద్ద నిమజ్జనం చేసే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. నీటిలోకి లోతుగా వెళ్లకూడదని, చిన్నపిల్లలను నిమజ్జన ప్రాంతాల వద్దకు తీసుకెళ్లొద్దని స్పష్టం చేశారు. భద్రతా సూచనలు పాటిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు .

సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ బతుకమ్మ పండుగను సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.

నిమజ్జన ప్రాంతాలలో మున్సిపల్, పంచాయతి అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

# ఇల్లంద ఊర చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## రూ.41.85 లక్షలతో చెరువు కట్టకు మరమ్మతులు





-రైతులకు ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలి: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట, నేటిధాత్రి:
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ఊర చెరువు కట్ట మరమ్మతు, అభివృద్ధి పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం శంకుస్థాపన చేశారు. రూ.41.85 లక్షల నిధులతో చేపట్టనున్న ఈ పనులతో చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టి, చెరువు సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోనున్నారు.

### నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు వ్యవసాయానికి కీలకమని అన్నారు. చెరువుల సంరక్షణతో సాగునీటి అవసరాలు తీరడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు దోహదపడుతుందని పేర్కొన్నారు. చెరువు కట్ట మరమ్మతు పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### సాగునీటి సరఫరాకు అంతరాయం వద్దు

చెరువు అభివృద్ధి పనుల వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా సాగునీటి కాలువల ద్వారా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అధికారులకు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, సమన్వయంతో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు, ఇతర సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెరువు కట్ట మరమ్మతులు పూర్తయితే చెరువు సంరక్షణతో పాటు సాగునీటి నిర్వహణ మరింత మెరుగుపడుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న, మాజీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఐనవోలు దేవస్థానం చైర్మన్ ప్రభాకర్ గౌడ్, ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పావని ఏకాంతం, వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, ఇల్లంద గ్రామ శాఖ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్రప్రసాద్, మండల బ్లాక్ అధ్యక్షురాలు సునీత గౌడ్, సీనియర్ నాయకులు సాయికుమార్, స్వామి, బుచ్చిమల్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

## 11 నుంచి 21 వరకు అమ్మవారికి రోజుకో అలంకరణ



వనపర్తి, నేటిధాత్రి:
వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈ నెల 11 నుంచి 21వ తేదీ వరకు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ శర్మ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చురాం వెంకటేష్, ఏపూరి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు నాగబంది యాదగిరి, మహిళా సంఘం అధ్యక్షురాలు పిన్నం వసంత నరేందర్, నగిశెట్టి సరిత, పిన్నం సుధారాణి, యువజన సంఘం సలహాదారులు కొండ మహేష్, అధ్యక్షులు బచ్చు వెంకటేష్, మీడియా ప్రచార కార్యదర్శి కల్వ భూపేష్ కుమార్ శెట్టి, మారం గోవిందు గుప్తా, గుంత శివశంకర్, కూన శివ, కూన చంద్రకాంత్ చందు ఒక ప్రకటనలో తెలిపారు.

### రోజుకో అలంకరణలో అమ్మవారు

ఉత్సవాల్లో భాగంగా 11న గౌరీదేవి, 12న అన్నపూర్ణాదేవి, 13న బాల త్రిపుర సుందరీదేవి, 14న గాయత్రీదేవి, 15న లలితాదేవి, 16న సరస్వతీదేవి, 17న లక్ష్మీదేవి, 18న దుర్గాదేవి, 19న మహిషాసురమర్దిని అలంకరణల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. 20న విజయదశమి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరీదేవి అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

### 21న శోభాయాత్ర.. కలశ నిమజ్జనం

ఈ నెల 21న ఉదయం 10 గంటలకు ఆలయంలో హోమం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, బలిహరణ కార్యక్రమాలు చేపడతారు. అనంతరం వనపర్తి పట్టణ పురవీధుల గుండా నందికోలా సేవ, దాండియా, భజనలు, భక్తి పాటలు, కోలాటాలతో భక్తుల సమక్షంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించనున్నారు. అనంతరం చెరువులో కలశ నిమజ్జనం కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

### భక్తులకు ఆహ్వానం

వనపర్తి పట్టణ భక్తులు, ఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ శర్మ కోరారు. భక్తులు అమ్మవారి దర్శనం చేసుకొని అన్నప్రసాదం, తీర్థప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాయడం మోదీకే చెల్లింది!

- ప్రజా రవాణాపై ఆంక్షలు విధించడం సిగ్గుచేటు
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట, నేటిధాత్రి:
ప్రజా పోరాటాలను అణిచివేసే ఉద్దేశంతో ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షలు విధించడం, ప్రజా రవాణాకు అంతరాయం కలిగించడం తీవ్ర ఆందోళన కలిగించే పరిణామాలని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ విమర్శించారు.కుంటి సాకులతో ఓటు హక్కును కాలరాస్తున్న ఎస్ఐఆర్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, ఇందుకు ప్రధాన బాధ్యులైన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో నిర్వహించతలపెట్టిన ప్రజా ఆందోళన మార్చ్‌లో పాల్గొనేందుకు వస్తున్న ప్రజలపై ముందస్తు నిర్బంధాలు విధించడం, కార్యకర్తలు, నిర్వాహకుల ఇళ్లకు పోలీసులు వెళ్లడం, వివిధ ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 250 రైలు సర్వీసులను రద్దు చేయడం, 57 ఢిల్లీ మెట్రో స్టేషన్లను మూసి వేయడం, ఇంటర్నెట్ సేవలను ఆపివేయడం, ఏడు అంచల భారీ కేడ్లు ఏర్పాటు చేయడం, వ్యాపార సముదాయాలను మూసివేయించడం వంటి చర్యలు ప్రజల స్వేచ్ఛాయుత రాకపోకలకు ఆటంకం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ చర్యల వల్ల రైతులు, కార్మికులు, విద్యార్థులు, రోజువారీ కూలీలు, వైద్య చికిత్స కోసం ప్రయాణించే రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భావప్రకటనా స్వేచ్ఛ, శాంతియుతంగా సమావేశమయ్యే హక్కు, దేశంలో స్వేచ్ఛగా సంచరించే హక్కులు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులని ఆయన గుర్తుచేశారు. పరిపాలనాపరమైన ఆంక్షలు చట్టబద్ధంగా ఉండాలని, శాంతియుత ప్రజాస్వామ్య భాగస్వామ్యానికి అనవసరమైన అడ్డంకులు సృష్టించకూడదని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు రాజ్యాంగ హక్కులను గౌరవించాలని, శాంతియుత నిరసనకారులపై ఏకపక్ష చర్యలకు పాల్పడకుండా ఉండాలని, ప్రజా రవాణా వ్యవస్థ సజావుగా అందుబాటులో ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అనవసర అసౌకర్యం కలగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. భావప్రకటనా స్వేచ్ఛకు, భిన్నాభిప్రాయాలకు, రాజ్యాంగ హక్కులకు గౌరవం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని పెద్దారపు రమేష్ పేర్కొన్నారు. శాంతియుత ప్రజా పోరాటాలను అడ్డుకోవడం కాకుండా ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని పెద్దారపు రమేష్ స్పష్టం చేశారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు సీనియర్ సిటిజెన్లు సహకరించాలి:ఎస్సై నరేష్



హుజూర్నగర్, నేటిధాత్రి:
స్థానిక ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో శనివారం సీనియర్ సిటిజెన్లతో హుజూర్నగర్ ఎస్సై నరేష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వృద్ధులు ఎల్లప్పుడూ సమాజంపై అవగాహన, స్పృహ కలిగి ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సీనియర్ సిటిజెన్లు ఎల్లవేళలా తమ వంతు సహకారం అందించాలని కోరారు. సమాజంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా అనుమానస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై నరేష్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సంఘ అసోసియేట్ అధ్యక్షులు ఎం ఎస్ ఎన్ రాజు, సీనియర్ సిటిజెన్లు దేవదానం, పారుపల్లి చంద్రశేఖర్, కెవిఎన్ మూర్తి, తాటి ప్రభాకర్ రెడ్డి, కే లక్ష్మయ్య, నూకల విద్యాసాగర్, పి ఎల్ ఎన్ రెడ్డి, పాపిరెడ్డి, దూత వెంకటేశ్వర్లు, పలువురు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు సీనియర్ సిటిజెన్లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వానికి గొడ్డలిపెట్టు



నర్సంపేట, నేటిధాత్రి:
ఇటీవల జరిగిన ఆర్టీసీ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు అద్దం పడుతున్నాయని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు తెలిపిన కూటమి ఓటమి పాలు కావడం ప్రభుత్వానికి కోలుకోలేని దెబ్బ అని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ సర్కార్ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం రెండు పీఆర్‌సీలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, వాటి గురించి పట్టించుకోకుండా ప్రభుత్వం కంటితుడుపు చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు డీఏలు పెండింగ్‌లో ఉంటే, కేవలం రెండు డీఏలు ఇస్తామని ప్రకటించడం, పైగా గత రెండు సంవత్సరాల పెండింగ్ డీఏ ఎరియర్స్‌ను అక్టోబర్ నెల జీతంలో కలపకుండా రిటైర్మెంట్ బెనిఫిట్స్‌లో ఇస్తామని చెప్పడం ఉద్యోగులను మరోసారి మోసం చేయడమేనని దుయ్యబట్టారు.

ఉద్యోగులతో పాటు నిరుద్యోగులను మోసం చేయడం ఈ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని గోనె యువరాజు ధ్వజమెత్తారు. ప్రభుత్వంపై ప్రజల్లో, ఉద్యోగుల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహం రాబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించబోతోందని, నిరుద్యోగులంతా ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ గ్రాడ్యుయేట్ అభ్యర్థి విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంఅందజేత.



చిట్యాల,నేటిధాత్రి:
చిట్యాల మండలం లోని నైన్ పాక గ్రామ పంచాయతీ సిబ్బంది కార్మికుడు నిరంతరం గ్రామ సేవకుడు ఎర్రబెల్లి రాజు తండ్రి ఎర్రబెల్లి సారయ్య ఇటీవలే అనారోగ్య కారణంగా మరణించగా నైన్ పాక జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాల పిఈటి బండి ప్రసాద్ నైన్ పాక గ్రామ యువ నాయకుల చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, 25 కేజీల రైస్ బ్యాగ్ ను వారి కుటుంబానికి అండగా మానవత్వ దృక్పథంతో తోడుగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో నైన్ పాక యువ నాయకులు గొర్రె అనిల్ యాదవ్ గువ్వటి కర్నాజి గాజబోయిన శివ రామ్ కృష్ణ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న దగాకోరు ప్రభుత్వం!

- కరెంటు కోతలతో అన్నదాతలకు అరిగోస
- 24 గంటల విద్యుత్ ఇవ్వాలి.. లేకుంటే కలెక్టరేట్ ముట్టడి



కరీంనగర్, నేటిధాత్రి:
రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దగాకోరు ప్రభుత్వమని బీజేపీ రాష్ట్ర నాయకుడు మేకల ప్రభాకర్ యాదవ్ విమర్శించారు. రైతులకు ఎదురవుతున్న విద్యుత్ కోతలను నిరసిస్తూ కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని వెదిర గ్రామ ఎక్స్ రోడ్డు వద్ద బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దగాకోరు పాలన సాగిస్తోందని, విద్యుత్ కోతలతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు.

### రైతుల కన్నీరు ప్రభుత్వానికి శాపం

ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు పెట్టిన కన్నీరు ప్రభుత్వాలకు తగులుతాయని ప్రభాకర్ యాదవ్ హెచ్చరించారు. రైతుల ఆవేదన కాంగ్రెస్ ప్రభుత్వానికి శాపంగా మారుతుందని, మరోసారి అధికారంలోకి రాకుండా రైతులే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన విధంగా రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

### కలెక్టర్ హామీ ఇచ్చేవరకు కదిలేది లేదు

భారీ నిరసన సందర్భంగా పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. ఆందోళనతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు నిరసనకారులను విరమింపజేసేందుకు ప్రయత్నించారు. అయితే కలెక్టర్ వచ్చి హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదంటూ బీజేపీ నాయకులు భీష్మించుకుని కూర్చున్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పు శ్రీనివాస్ పటేల్, బండ తిరుపతి రెడ్డి, దళిత మోర్చా మండల ఉపాధ్యక్షుడు కొలపురి రమేష్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మామిడిపెల్లి చైతన్య, మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్, గుంట అశోక్, మండల ఉపాధ్యక్షులు కాడే నర్సింగం, దురుశెట్టి రమేష్, సర్పంచ్ దయ్యాల వీరమల్లు, ఉప సర్పంచ్‌లు వేముండ్ల కుమార్, కుమ్మరి అనిల్, బీర్ల వినోద్, సందపలుకల మహేందర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు దయ్యాల రాజు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు జంగిలి కరుణాకర్, యువ మోర్చా నాయకులు ఎడవెల్లి రాం, ఎడవెల్లి లక్ష్మణ్, బండారి శ్రీనివాస్, మాడిశెట్టి అనిల్, ఐటీ సెల్ మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్, నాయకులు సూదగోని మహేష్, రాళ్లబండి సత్యనారాయణ రెడ్డి, వేముల రమేష్, షేవెళ్ల అక్షయ్, పురేళ్ల రాజశేఖర్, కదారి శ్రీనివాస్, మంద రాజశేఖర్, కారుపాకల నరేష్, బుర్ర శ్రీధర్, మహేష్, ఉత్తేం సాయి, జాడి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి ఆర్టీసీ బస్టాండులో వ్యాపారాల జోరు!

- ప్రయాణికుల ఇబ్బందులు పట్టని అధికారులు
- బస్టాండును తనిఖీ చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక

వనపర్తి, నేటిధాత్రి:
వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ సతీష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆధ్వర్యంలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు బస్టాండును తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

### వాహనాల నిలిపివేతకు రాళ్ల అడ్డంకులు

బస్టాండులోని హోటల్ ఎదుట ప్రయాణికులు తమ వాహనాలను నిలిపేందుకు వీలులేకుండా డిపో మేనేజర్ రాళ్లు అడ్డంగా వేయించారని సతీష్ యాదవ్ ఆరోపించారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్టాండులోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడంపై ఆర్టీసీ అధికారులను ప్రశ్నించారు.

### దసరా వేళ బస్సుల కొరత.. అపరిశుభ్రత

దసరా పండుగ నేపథ్యంలో ప్రయాణికులు బస్సుల కోసం బస్టాండులో గంటల తరబడి ఎదురుచూస్తున్నారని, మరోవైపు బస్సుల కొరత కూడా వేధిస్తోందని సతీష్ యాదవ్ పేర్కొన్నారు. బస్టాండులో చెత్తాచెదారం పేరుకుపోవడంతో అపరిశుభ్రత నెలకొందని, దోమల వ్యాప్తి పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

### బస్టాండు అభివృద్ధిపై నిర్లక్ష్యమెందుకు?

దివంగత ఎంపీ రాజా రామేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే జయరాములు హయాంలో ఏర్పాటు చేసిన బస్టాండు ప్రస్తుతం పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలకు సరిపోవడం లేదని సతీష్ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్టాండుకే ఈ దుస్థితి ఉంటే, ప్రయాణికుల సమస్యలను అధికారులు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. బస్టాండు అభివృద్ధిపై ఆర్టీసీ అధికారులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### తనిఖీలో పాల్గొన్న నాయకులు

ఈ తనిఖీలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకుడు కొత్తగొల్ల శంకర్, బీజేపీ నాయకులు రవి, రామస్వామి, తిరుపతి నాయక్, శివకుమార్, సాయికుమార్, గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య అన్నదానానికి అరుదైన మైలురాయి!

## 60 నెలలుగా నిరంతర సేవ.. వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



మంచిర్యాల, నేటిధాత్రి:
మంచిర్యాల పట్టణంలో వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య రోజున నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 60 నెలలు పూర్తి చేసుకుంది. ఐదేళ్లుగా నిరాటంకంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం నిరుపేదల ఆకలి తీర్చుతూ వారికి అండగా నిలుస్తోంది. 2021లో మంచిర్యాల ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో పడకంటి శ్రీనివాస్ నిర్వహణలో ప్రారంభమైన ఈ అన్నదాన కార్యక్రమం 2022 నుంచి వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో కొనసాగుతోంది.

### దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ

అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం మంచిర్యాల ఐబీ చౌరస్తాలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. దాతలు గుండ రాజేశ్, గంప కుమారస్వామి, బొమ్మకంటి ప్రభాకర్ అందించిన సహకారంతో కార్యక్రమాన్ని చేపట్టారు. ఐదేళ్లుగా సేవా కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తూ నిరుపేదలకు అన్నదానం చేయడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు.

### నిరుపేదలకు వాసవి క్లబ్స్ అండ

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వాసవి క్లబ్స్ అంతర్జాతీయ సంస్థ పరిపాలనా ఉపాధ్యక్షులు సిరిపురం రాజేశ్, ముక్తా శ్రీనివాస్, గవర్నర్ పుల్లూరి బాలమోహన్ మాట్లాడుతూ.. అమావాస్య అన్నదాన కార్యక్రమం 60 నెలలు పూర్తి చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ సేవా కార్యక్రమానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. వివిధ సేవా కార్యక్రమాల్లో ముందుండే వాసవి క్లబ్స్ స్వచ్ఛంద సంస్థ నిరుపేదలకు, పేద వైశ్యులకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

### దాతలకు సన్మానం

అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలతో పాటు వాసవి క్లబ్స్ ప్రతినిధులను నిర్వాహకుడు పడకంటి శ్రీనివాస్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ క్యాబినెట్ కార్యదర్శి సేవ కేశెట్టి వంశీకృష్ణ, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు మాదంశెట్టి సత్యనారాయణ, చిలువేరు వైకుంఠం, చిలువేరు శ్రీనివాస్, వాసవి క్లబ్ నాయకులు రాచర్ల చంద్రశేఖర్, నల్మాస్ ప్రవీణ్, వెలిశెట్టి రాఘవేంద్ర, పడకంటి రజిత, గుండా మనోహర్, బండ శ్రీనివాస్, తోట రాజయ్య, చందూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



శ్రీరాంపూర్ , నేటిధాత్రి :
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బతుకమ్మ పండుగలో తొలి రోజైన ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పలువురు ఆకాంక్షించారు.



# పరకాలకు జిల్లా హోదా ఎందుకు తేలేదు?

●పాలాభిషేకాలు కాదు..ప్రజలకు సమాధానం చెప్పాలి

●బీజేపీ నిరసన..మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డిపై డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు విమర్శలు



పరకాల,నేటిధాత్రి:

పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించడంతో పాటు ప్రత్యేక జిల్లా హోదా కల్పించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,పరకాల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు విమర్శించారు.పదేళ్లపాటు అధికారంలో ఉండి పరకాలకు జిల్లా హోదా ఎందుకు తీసుకురాలేకపోయారో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి అమరధామం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ,పరకాలకు జిల్లా హోదా కల్పించడంలో గత ప్రభుత్వం అనుసరించిన వైఖరిని నిరసించారు.ఈ సందర్భంగా డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు,బీజేపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించాలన్న ప్రజల ఆకాంక్షను గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు.పదేళ్లపాటు అధికారంలో ఉండి,పరకాల ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన చల్లా ధర్మారెడ్డి జిల్లా హోదా సాధించడంలో ఎందుకు విఫలమయ్యారని ప్రశ్నించారు.పరకాలకు జిల్లా హోదా తీసుకురాలేకపోయిన చల్లా ధర్మారెడ్డి ఇప్పుడు ఏం సాధించామని పాలాభిషేకాల రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.పరకాల ప్రజలకు జరిగిన అన్యాయంపై సమాధానం చెప్పకుండా రాజకీయ ఆర్భాటాలకు దిగడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని వ్యాఖ్యానించారు.ప్రజలకు కావాల్సింది పాలాభిషేకాలు,ప్రచార ఆర్భాటాలు కాదని,అమరవీరుల చరిత్రకు తగిన గుర్తింపు,జిల్లా హోదా,పట్టణ సమగ్ర అభివృద్ధి అని స్పష్టం చేశారు.పరకాల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు,అమరవీరుల త్యాగాలకు తగిన గుర్తింపు సాధించేందుకు బీజేపీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని నాయకులు పేర్కొన్నారు.పరకాల జిల్లా ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.నిరసన కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్,బెజ్జంకి పూర్ణచారి,ఆకుల లావణ్య శ్రీధర్,జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్పీ జయంతిలాల్,దేవునూర్ మేఘనాథ్,జిల్లా కోశాధికారి ఎర్రం రామన్న,మండల అధ్యక్షుడు కాసగాని రాజ్‌కుమార్ గౌడ్,నడికూడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్,పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం,పాలకుర్తి తిరుపతి,గుండెబోయిన నర్సయ్య,ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి ఉడుత చిరంజీవి,దళిత మోర్చా ఉపాధ్యక్షుడు దుబాసి కృష్ణప్రసాద్,నాయకులు మార్త రాజభద్రయ్య,సాదా మధుకర్,దంచనాధుల సత్యనారాయణ,దంచనాధుల కిరణ్,పిట్ట కిషోర్,ముత్యాల దేవేందర్,ఆకుల రాంబాబు,సారంగ నరేష్,పైండ్ల రంజిత్,తడక పూర్ణచందర్,దయ్యాల దేవరాజ్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొలనుపాక రేవంత్ సిద్ధు,మాచబోయిన క్రాంతి,కక్కు రాజు,జనగాం రాజు యాదవ్,రనమల్ల నవీన్,దుమల నగేష్,రేగురి శశిధర్ రెడ్డి,మార్క అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు నిరంతరం అండగా ఉంటాం

-ఎన్నికల్లో గెలిపించినందుకు కార్మికులకు సిపిఐ కృతజ్ఞతలు - పంజాల శ్రీనివాస్



కరీంనగర్, నేటిధాత్రి:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుర్తింపు సంఘం కోసం జరిగిన ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్, టీఎంయూ, ఎన్ఎంయూ కూటమి గెలుపు కార్మికుల జీవితాలకే ఒక మలుపు అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎంప్లాయిస్ యూనియన్, టీఎంయూ, ఎన్ఎంయూ కూటమిల సమిష్టి కృషి, పట్టుదల మూలంగా ఆర్టీసీ ఎన్నికల్లో అత్యధిక డిపోలలో విజయం సాధించడం పట్ల, ఇంతటి భారీ మెజారిటీని అందించిన ప్రతి ఒక్క ఆర్టీసీ సోదరునికి, సోదరీమణులకు సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి పక్షాన శ్రీనివాస్ కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీ ఎన్నికల్లో కరీంనగర్ రీజనల్ జోన్ అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఎంప్లాయిస్ యూనియన్, టీఎంయూ, ఎన్.ఎం.యూ కూటమిని గెలిచినందున శనివారం కరీంనగర్ టూ డిపో ముందు పంజాల శ్రీనివాస్ ఆర్టీసీ కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్మికులు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఆర్టీసీ సంస్థలో ఎన్నికలు లేకపోవడం వల్ల, సంఘాలను నిర్వీర్యం చేయడం మూలంగా కార్మికులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడారని, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకవెళ్లడానికి, సంఘాల నాయకులకు కూడా చెప్పుకోవడానికి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని ఎట్టకేలకు ఆర్టీసీ ఎన్నికలు జరిగాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడైనా, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నైనా ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి నాటి నుంచి నేటి వరకు దిక్సూచిగా నిలుస్తున్నది కేవలం ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమేనన్నారు. ప్రధానంగా కార్మిక సంక్షేమానికి కట్టుబడి ఉండి, నిజాయితీగా, నిబద్ధతో పనిచేయాలనే సంకల్పంతో ఎన్నికల్లో పోటీచేసిన ఎంప్లాయిస్ యూనియన్, టీఎంయూ, ఎన్.ఎం.యూ కూటమిని ఓడించడానికి ప్రత్యర్థి సంఘాలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా, ఎన్నడూ లేని విధంగా ఎన్ని కుట్రలు చేసినా, అధికార పార్టీ నాయకులు ప్రత్యక్షంగా రంగంలోకి దిగి, అధికారాన్ని అడ్డం పెట్టుకొని గెలుపు కోసం కార్మికుల మధ్య చిచ్చు పెట్టాలని చూసినప్పటికీ ఆర్టీసీ కార్మికులు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, కార్మిక హక్కుల కోసం పోరాడే వారు కావాలని, ప్రశ్నించే గొంతుకలు గెలవాలని,కార్మిక సమస్యల పరిష్కారమే పరమావధిగా పని చేస్తున్న ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన ఎంప్లాయిస్ యూనియన్ ను, టీఎంయూ, ఎన్.ఎం.యూ కూటమిని నమ్మి గెలిపించడం అభినందనీయం అని, భవిష్యత్తులో కూడా ఈకూటమి కార్మికులకు అండగా ఉండాలని ఆర్టిసి కార్మిక సంఘ నాయకులకు శ్రీనివాస్ సూచించారు. ఈకార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, మచ్చ రమేష్, ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి చీర్లవంచ శ్రీనివాస్, చైర్మన్ కె.తిరుపతి, అధ్యక్షులు రంగాచారి, టీఎంయూ అధ్యక్షులు కనకయ్య, కార్యదర్శి ఎం.ఆర్.రెడ్డి, చైర్మన్ ఎం.వి.ఆర్.రెడ్డి, నాయకులు బాకం ఆంజనేయులు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

వేడుకలను ప్రారంభించిన ప్రిన్సిపల్ ఆచార్య జె. కృష్ణవేణి



హనుమకొండ, నేటిధాత్రి:

కాకతీయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జె. కృష్ణవేణి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థినులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు.



## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

ఈ సందర్భంగా ఆచార్య జె. కృష్ణవేణి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ప్రకృతితో మనకున్న అనుబంధానికి, మహిళల ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. యువత మన సంప్రదాయాలను తెలుసుకోవడంతోపాటు వాటి పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.

ప్రొఫెసర్ ఆచార్య గాదె సమ్మయ్య మాట్లాడుతూ.. విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని భావితరాలకు అందించడంలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుకన్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రతి అమావాస్యకు అన్నదానం

యాదాద్రి ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ




యాదగిరిగుట్ట, నేటిధాత్రి:

యాదగిరిగుట్టలో యాదాద్రి ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సింహద్వారం వద్ద భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

కీర్తిశేషులు బెలిదే వనమ్మ, లక్ష్మీనారాయణ గుప్త జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు బెలిదే సౌమ్య, శ్రీధర్ గుప్త, బెలిదే స్వప్న, కిషోర్ గుప్త అన్నదానానికి సహకరించారు. అలాగే లింగ అన్నపూర్ణ, కృష్ణమూర్తి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు లింగ సౌమ్య, సంతోష్ గుప్త అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రతి అమావాస్యకు అన్నదాన సేవను కొనసాగిస్తూ భక్తులకు సేవలందిస్తున్న సమితి సభ్యులను, పూర్వీకుల జ్ఞాపకార్థం అన్నదానం చేస్తున్న దాతలను పలువురు అభినందించారు.

# జర్నలిస్టుల ఐక్యతే లక్ష్యం

టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడిగా పెద్దోజు దేవేందర్





మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:

భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల టీయూడబ్ల్యూజే (హెచ్-143) నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పెద్దోజు దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా క్యాతరాజు రజనీకాంత్ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యతకు కృషి చేస్తామని, మండలంలోని జర్నలిస్టుల సమస్యలను జిల్లా అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పాటుపడతామని తెలిపారు.

కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నిమ్మల సారయ్య, ప్రధాన కార్యదర్శి కాట్కూరి ఐలయ్య, గౌరవ అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్, కోశాధికారి నాసాని విద్యాసాగర్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎన్నికల్లో ఈయూ-ఏఐటీయూసీ కూటమి ఘన విజయం



●ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే లక్ష్యం

●కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు

●ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

భూపాలపల్లి నేటిధాత్రి :

ఈ నెల 9న జరిగిన ఆర్టీసీ ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ)--ఏఐటీయూసీ కూటమి ఘన విజయం సాధించడం అభినందనీయమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడమే లక్ష్యంగా కూటమి ముందుకు సాగుతుందని తెలిపారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎన్ని నిర్బంధాలు ఎదురైనా, ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు జరిగినా కార్మికులు ఎంప్లాయీస్ యూనియన్ కూటమికి అధిక మెజారిటీతో విజయాన్ని అందించడం హర్షణీయమన్నారు. కార్మికులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 90 ఆర్టీసీ డిపోలు ఉండగా, వాటిలో 60 డిపోల్లో ఎంప్లాయీస్ యూనియన్ కూటమి విజయం సాధించిందని రాజ్ కుమార్ తెలిపారు. నాలుగు వేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో కూటమి గెలుపొందడం కార్మికుల మద్దతుకు నిదర్శనమన్నారు. వరంగల్ రీజియన్ స్థాయిలోనూ కూటమి ఘన విజయం సాధించడం శుభపరిణామమని పేర్కొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా రాబోయే రోజుల్లో నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు కూటమి కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో కూటమిని గెలిపించిన ఆర్టీసీ కార్మికులందరికీ ఏఐటీయూసీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖ్యాత రాజు సతీష్, సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, ఎంప్లాయీస్ యూనియన్ డిప్యూటీ సెక్రటరీ రాజయ్య, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎల్ల గౌడ్, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ మంతెన అనిత, డిపో వైస్ ప్రెసిడెంట్ తోక రాజయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గవర్నర్ కోటాలో డా. పెరుమాండ్ల రామకృష్ణ కు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి

-కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం సూర్యకిరణ్



హనుమకొండ, నేటిధాత్రి:

కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం సూర్యకిరణ్ హైదరాబాద్‌లో ఒక ప్రకటనలో మాట్లాడుతూ, మాదిగ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రముఖ వైద్యులు, ప్రజాసేవకులు డా. పెరుమాండ్ల రామకృష్ణకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, కాంగ్రెస్ అధిష్టానం పెద్దలకు విజ్ఞప్తి చేశారు.

ఎన్ఎస్‌యూఐ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన డా. రామకృష్ణ, ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ప్రజా సమస్యలు, దళిత--బహుజన సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని సూర్యకిరణ్ తెలిపారు. ఎమ్మెల్సీ మరియు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం 30 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఆయనకు మద్దతుగా సిఫారసు లేఖలు ఇచ్చారని తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో ఎన్నో కేసులు ఎదురైనా పార్టీ మారకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగారని, గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో తనకు టికెట్ అవకాశం లభించకపోయినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి తనకు టికెట్ వచ్చినప్పుడు ఎంత కష్టపడతారో అదే స్థాయిలో కష్టపడి పనిచేశారని పేర్కొన్నారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను కాంగ్రెస్ నాయకత్వం గుర్తించాలని కోరారు.

రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలు, బలహీన వర్గాలకు నిరంతరం వైద్య, సామాజిక సేవలు అందిస్తూ "పేదోళ్ల డాక్టర్"గా గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజాసేవకు అంకితమై హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలోని ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి సేవా కార్యక్రమాల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ఆయన సేవలకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలోనే కాకుండా విదేశాల నుంచి కూడా పలు సామాజిక సేవా అవార్డులు లభించాయని తెలిపారు.

వైద్య రంగంలో అనుభవంతో పాటు ప్రజా సమస్యలపై ఉద్యమకారుడిగా, దళిత--బహుజన వర్గాల గొంతుకగా పనిచేస్తున్న డా. రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే మాదిగలతో పాటు పేదలు, దళిత--బహుజన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం లభించినట్లవుతుందని సూర్యకిరణ్ పేర్కొన్నారు.

కావున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు డా. పెరుమాండ్ల రామకృష్ణ సేవలు, పార్టీ పట్ల ఆయన నిబద్ధతను పరిగణనలోకి తీసుకొని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం సూర్యకిరణ్ విజ్ఞప్తి చేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి సమష్టిగా కృషి చేయాలి



భూపాలపల్లి నేటిధాత్రి

ఉమ్మడి నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృతంగా అవగాహన కల్పించి, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గ్రామాలు, మండలాల వారీగా పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని అన్నారు. పార్టీ విధానాలు, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించి ప్రజల్లో బీజేపీపై మరింత విశ్వాసం కల్పించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల వరకు నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు.

జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, మాజీ జిల్లా అధ్యక్షులు నాగపురి రాజమౌళి గౌడ్, వెన్నంపల్లి పాపన్న, కన్నం యుగదీశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాద్ రావు, ఎరుకల గణపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, వివిధ మోర్చాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దూరదృష్టితోనే భూపాలపల్లి జిల్లా ఏర్పాటు!

●దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా భారీ బైక్ ర్యాలీ

●కలెక్టరేట్ ఎదుట కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



భూపాలపల్లి, నేటిధాత్రి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు వెనుక మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూరదృష్టి, ప్రత్యేక చొరవ ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

## హనుమాన్ ఆలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ

మూడు రోజులపాటు నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా భూపాలపల్లిలోని హనుమాన్ ఆలయం నుంచి మెడికల్ కళాశాల మీదుగా సమీకృత జిల్లా కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. అంతకుముందు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టరేట్ ఎదుట తెలంగాణ బాపు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

## మారుమూల ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా తీర్చిదిద్దారు

ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. గతంలో మారుమూల ప్రాంతంగా ఉన్న భూపాలపల్లిని జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేసి, పరిపాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. జిల్లా ఏర్పాటు అనేది అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కాదని, ఈ ప్రాంత అభివృద్ధిపై ముందుచూపుతో ఆలోచించి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాను జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలుగా విభజించాలనే ఆలోచన కేసీఆర్‌కు ముందుగానే ఉందని అప్పట్లో డెక్కన్ క్రానికల్‌లో పనిచేసిన సీనియర్ పాత్రికేయుడు కృష్ణారావు తనతో చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. 2016 అక్టోబరు 11న కొత్త జిల్లాల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కేసీఆర్ బాటలు వేశారని అన్నారు.

## జయశంకర్ పేరు పెట్టడం గర్వకారణం

తెలంగాణ ఉద్యమానికి విలువైన సలహాలు, సూచనలు అందించిన ప్రొఫెసర్ జయశంకర్ పేరును జిల్లాకు పెట్టడం తెలంగాణ సమాజానికి గర్వకారణమని గండ్ర పేర్కొన్నారు. ఆయనకు సముచిత గౌరవం కల్పించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. భూపాలపల్లి ప్రజలు కేసీఆర్‌ను ఎప్పటికీ మరచిపోరని, ఆయనను తమ గుండెల్లో నిలుపుకుంటారని తెలిపారు.

## ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భూపాలపల్లిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గండ్ర వివరించారు. జిల్లా కలెక్టరేట్, పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయం, ఆసుపత్రి, వైద్య కళాశాల, సింగరేణి కార్మికుల కోసం వెయ్యి నూతన నివాస గృహాలు, పేదల కోసం రెండు పడక గదుల ఇళ్లు, డిగ్రీ కళాశాల వంటి నిర్మాణాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన పరిపాలనా సౌకర్యాలు కల్పించారని అన్నారు.

## ప్రజలకు చేరువైన పాలన

గతంలో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులను కలవాలంటే వరంగల్ వెళ్లాల్సి వచ్చేదని, ఒక్కోసారి రెండు రోజుల సమయం పట్టేదని గండ్ర గుర్తుచేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలోనే కలెక్టర్, ఇతర అధికారులను సులభంగా కలిసే అవకాశం ఏర్పడిందన్నారు. గతంలో తెలంగాణలో పది జిల్లాలు ఉండగా, కేసీఆర్ ప్రభుత్వం వాటిని 33 జిల్లాలకు విస్తరించి పాలనను ప్రజలకు చేరువ చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కాఫీతో గుండెకు రక్ష

మారిన జీవనశైలిలో గుండె జబ్బుల ముప్పు నానాటికీ పెరుగుతున్నది. అయితే, మనం రోజూ తాగే కాఫీ గుండెను పదిలంగా ఉంచుతుందని సరికొత్త పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. రోజుకు రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగడం వల్ల గుండె జబ్బుల ముప్పు గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ బేకర్ హార్ట్ అండ్ డయాబెటిస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ప్రతిష్ఠాత్మక పరిశోధనను నిర్వహించారు. బ్రిటన్‌కు చెందిన 'యూకే బయోబ్యాంక్' నుంచి సేకరించిన దాదాపు నాలుగున్నర లక్షల మంది డేటాను విశ్లేషించి ఈ అంచనాకు వచ్చారు. దాదాపు పన్నెండున్నర సంవత్సరాల పాటు వీరి ఆరోగ్య అలవాట్లను, కాఫీ వినియోగాన్ని పరిశోధకులు నిశితంగా గమనించారు. ఈ సుదీర్ఘ అధ్యయనంలో ఆశ్చర్యకరమైన నిజాలు వెలుగుచూశాయి.

రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగే వారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం, కాఫీ తాగని వారి కంటే 20% తక్కువగా ఉన్నట్లు తేలింది. గ్రౌండ్ కాఫీ, ఇన్‌స్టంట్ కాఫీ లేదా డీకాఫిన్ అంటే కెఫిన్ తీసేసిన కాఫీ... రకం ఏదైనా సరే, కాఫీ క్రమం తప్పకుండా తాగే వారిలో అకాల మరణాల రేటు చాలా తక్కువగా ఉంది. ఇక, కాఫీలో కేవలం కెఫిన్ మాత్రమే కాదు, శరీరంలో వాపులను తగ్గించే, జీవక్రియలను మెరుగుపరిచే 100కు పైగా జీవసంబంధిత సమ్మేళనాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. అయితే... చక్కెర, పాలు అతిగా లేకుండా బ్లాక్ కాఫీ లేదా తక్కువ మోతాదు పాలతో తీసుకుంటే ఈ ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. నిజజీవితంలో ఎంతో ఉపయోగపడే ఈ పరిశోధన, కాఫీ ప్రియులకు ఒక తీపి కబురనే చెప్పాలి!

# ఆరోగ్యమే మహాభాగ్యం..

## ఆరోగ్యంగా ఉండాలంటే ఈ 10 అలవాట్లు తప్పనిసరి



నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

**మానసిక శ్రమ ఎక్కువ..**

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

**సరిపడా నిద్ర పొందితేనే..**

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

**నిద్రలేమి సంకేతాలు ఇవే..**

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# వెల్లుల్లితో ఎన్ని లాభాలో.. విరిగిన ఎముకలతో సహా..

ఏ మహామూలిక గుండెజబ్బులకు గొప్ప ఔషధమో, కుష్ఠు సహా అన్ని చర్మవ్యాధులకు నివారకమో, పక్షవాతం మొదలుకొని నరాల వ్యాధులన్నింటికీ ఉపశమనమో... విరిగిన ఎముకలతో సహా సమస్త ఎముక వ్యాధులను ఎదుర్కొనే శక్తిని కలిగిస్తుందో, సంతానాన్నిస్తుందో లైంగిక సమర్థతని పెంచుతుందో ఆ మహౌషధి... వెల్లుల్లికి దణ్ణాలు.

**ఇమ్యూనిటీ బూస్టర్ వెల్లుల్లి**

కాశ్యపసంహిత వైద్యగ్రంథంలో 'లశునకల్పం' అనే అధ్యాయమే ఉంది. వెల్లుల్లి ఆయుష్షును పెంచుతుంది, ఊపిరితిత్తుల్లో పేరిన కఫాన్ని కరిగిస్తుంది. జీర్ణశక్తిని, బలాన్ని, లైంగిక శక్తిని పెంపొందిస్తుంది. ఈ కారణాల వల్లే ఆయుర్వేదం వెల్లుల్లిని అమృతంతో సమా నం అన్నది! జీవశక్తినిచ్చే రెజువెనేటర్ వెల్లుల్లి.

వెల్లుల్లి నోటిదుర్వాసనను తగ్గించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది.



కొవ్వును నియంత్రిస్తుంది. దంతాలు, కండరాలు, గోళ్లు, వెంట్రుకలు బల పడేలా చేసి శరీర వర్ణాన్ని మెరుగుపరుస్తుంది. రక్తప్రసరణను, నాడీవ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే స్త్రీ-పురుషులలో సంతాన వ్యవస్థను బలపరచి సంతానప్రాప్తికి సహాయ పడుతుంది. మేధస్సు పెరుగుతుంది. కంఠస్వరం మెరుగవుతుంది.

పాలలో ఉడికించిన వెల్లుల్లి తాగితే ఆస్తమా తగ్గుతుంది. క్షయ, న్యుమోనియాలో కఫాన్ని కరిగించి శ్వాస సులభం చేస్తుంది. వెల్లుల్లి రసాన్ని వేడి నీటితో తీసుకుంటే ఉబ్బసం, దగ్గు, ఆయాసం తగ్గుతాయి.

**ఔషధంలా తినాలి!**

వెల్లుల్లిని ఔషధంగా తీసుకున్నప్పుడే దాని ప్రయోజనాలు దక్కుతాయి. రోజుకు రెండు రెబ్బలు ఎక్కువలో ఎక్కువ మోతాదుఅంతకు మించకుండా ఉంటేనే ఆరోగ్యానికి మంచిది. మితిమీరితే ప్రయోజనానికి బదులు హాని కలుగుతుంది. బీ-కాంప్లెక్స్ మాత్ర రోజుకొక్కటి వేసుకుంటే బలం. అంతకన్నా ఎక్కువ మింగితే ఎలా ప్రమాదకరమో, అలాగే వెల్లుల్లి అతిగా తింటే గుండె, చర్మం, నరాలు, సంతాన యోగ్యత, లైంగిక సామర్థ్యానికి హాని కలిగించవచ్చు.

ఒక మనిషికి రోజుకు 1-2 రెబ్బల వెల్లుల్లి ఎక్కువలో ఎక్కువ మోతాదు. అంతకన్నా ఎక్కువగా తినవద్దనే సూచన! వంటకాల్లో వెల్లుల్లి తిననివారు భోంచేశాక 1-2 రెబ్బలు పొట్టు వలిచి, నమలకుండా మింగేయవచ్చు!

**అమృతమే కానీ...**

దేవతల అమృతం భూమిపై చింది వెల్లుల్లి మొలిచిందని ఐతిహ్యం. అది అశుభ్రమైన చోట పడటాన దానికి దుర్వాసన ఏర్పడిందని కథ. సుగంధ ద్రవ్యాలలో వెల్లుల్లి ఉగ్రగంధి. మాంసంలోని దుర్వాసన తొలగించేందుకు ఉపయోగపడ్తుంది. కూరగాయలకు అలాంటి వాసనలేవీ ఉండవు కాబట్టి, శాకాహారంలో దీనికి అంత అవసరం లేదని భావించి శ్రోత్రియులు, శుద్ధ శాకాహారులు సాధారణంగా వెల్లుల్లి వాడరు. "వెల్లుల్లిం దిలపిష్టమున్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపగా" అంటూ వెల్లుల్లి వేసి వండిన తెలికిపిండిని విధవరాలు వడ్డిస్తుంటే తినాల్సి వచ్చిన దౌర్భాగ్యానికి బాధపడ్డాడు శ్రీనాథుడు.

నేటి కాలంలో విచిత్రంగా వెల్లుల్లి వాడకం మితిమీరింది. ఆఖరికి ఇడ్లీచట్నీలో కూడా వెల్లుల్లి కలిపేస్తున్నారు. రేపు ఇడ్లీలో వెల్లుల్లి కలిపినా ఆశ్చర్యం లేదు. అవధులు దాటిన వేలంవెర్రి ప్రమాదకరం. వెల్లుల్లి అతిగా తిన్న వ్యక్తుల శరీరం నుంచి వెలువడే గవులుకంపు ఇతరులకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. పౌర సంబంధమైన వృత్తుల్లో ఉన్నవారి కెరీర్‌ని కూడా అది దెబ్బతీస్తుంది.

వెల్లుల్లి మొదట ఔషధ ద్రవ్యమే! వంటిల్లు వెల్లుల్లికి సొంతిల్లు కాదు! 4,500 సంవత్సరాల క్రితం ఈజిప్టు పిరమిడ్ల నిర్మాణ కాలంలో కార్మికులంతా బలం, ఆరోగ్యం కోసం వెల్లుల్లి తప్పనిసరిగా తినాలని ఒక రాజాజ్ఞ ఉండేదట! అలా వంట గదిలోకి ప్రవేశించింది వెల్లుల్లి. ఆహార పదార్థాల్లో అత్యవసరం అయితేనే వెల్లుల్లిని చేర్చండి. కమ్మగా ఉండే వంటకాల సహజ పరిమళాన్ని వెల్లుల్లి కమ్మేస్తుంది. ఏ కూరతిన్నా వెల్లుల్లి రుచే! అందువలన కూర గాయల సహజ పరిమళాన్ని, రుచిని ఆస్వాదించలేకపోతున్నాం! అతి సర్వత్రా వర్జయేత్ కదా!

– డా. జి వి పూర్ణచందు, 9440172642

# వేసవిలో మునగాకుతో కలిగే అద్భుత ప్రయోజనాలు.. తెలిస్తే అస్సలు వదలరు

ఇంటర్నెట్ డెస్క్: సాధారణంగా మునగ కాయలను మనం ఎంతో ఇష్టంగా తింటాం. కానీ, మునగాకులోని ఆరోగ్య రహస్యాలను చాలా మంది పట్టించుకోరు. మునగాకు వేసవి కాలంలో శరీరానికి ఒక వరప్రసాదం లాంటిది. ఎండల వేడిని తట్టుకోవడమే కాకుండా, శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మునగ ఆకు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు ఎంటో తెలుసుకుందాం.

**1. శరీరానికి చలవ:**

మునగాకులో సహజసిద్ధమైన చలవ చేసే గుణాలు మెండుగా ఉన్నాయి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగకుండా నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. దీనివల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం తగ్గుతుంది.

**2. శక్తినిచ్చే పవర్‌హౌస్:**

వేసవిలో అధిక చెమట వల్ల మనం త్వరగా అలసిపోతాం. మునగాకులో ఉండే ఐరన్, క్యాల్షియం, విటమిన్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. నీరసాన్ని తగ్గించి రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి.

**3. రోగనిరోధక శక్తి పెంపు:**

వేసవిలో ఆహారం త్వరగా పాడవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. మునగాకులో ఉండే విటమిన్-సి రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని కాపాడుతుంది.

**4. జీర్ణక్రియ మెరుగుపడుతుంది:**

మునగ ఆకులో పీచు పదార్థం పుష్కలంగా ఉంటుంది. ఇది వేసవిలో వచ్చే మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలను దూరం చేస్తుంది. పొట్టను శుభ్రంగా ఉంచుతుంది.

**5. చర్మ సౌందర్య:**

ఎండ వల్ల చర్మం కమిలిపోవడం సహజం. మునగాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షించి, చర్మం ప్రకాశవంతంగా ఉండేలా చేస్తాయి.

**6. మునగాకుతో విటమిన్ సి:**

విటమిన్ సి అధికంగా ఉన్న పదార్థాలు అంటే నిమ్మకాయ, ఉసిరికాయ, నారింజ వంటి పండ్లతో మునగాకు కలిపి తీసుకుంటే చాలా మంచిది. మునగాకు పొడి చేసుకొని అందులో కాసింత నిమ్మరసం కలుపుకొని తీసుకుంటే రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం.

**7. మిరియాలతో మునగాకు:**

మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. మునగాకుతో మిరియాలు కలిపి తీసుకుంటే న్యూట్రియెంట్స్ రెట్టింపవుతాయి. పొడిగా చేసుకొనేటప్పుడు అందులో కొన్ని మిరియాలు కలుపుకుంటే బాగుంటుంది.

**మునగ ఆకును ఎలా తీసుకోవాలి?**

వారానికి రెండు సార్లు పప్పులో కానీ, ఇతర కూరల్లో మునగాకు వేసుకొని తింటే మంచిది.

ఎండబెట్టిన ఆకును పొడి చేసి మజ్జిగలో కలుపుకుని తాగితే వేసవి వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది.



పరగడుపున మునగ ఆకుల డికాషన్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది

గమనిక: ఇందులోని సమాచారం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న వివిధ వనరుల ఆధారంగా పాఠకులకు అందించడం జరుగుతోంది. ఈ సమాచారాన్ని నేటిధాత్రి స్వతంత్రంగా ధ్రువీకరించలేదు.

# పురుషుల కన్నా మహిళలకు నిద్ర కాస్త ఎక్కువ అవసరం.. ఎందుకంటే..?

నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

**మానసిక శ్రమ ఎక్కువ..**

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే



ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

**సరిపడా నిద్ర పొందితేనే..**

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

**నిద్రలేమి సంకేతాలు ఇవే..**

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు!



● రవాణా వ్యవస్థ స్తంభించినా పోరాటం ఉధృతం

● ప్రజలపైకి తుపాకులతో పోలీసులను పంపడం దుర్మార్గం : డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

ఢిల్లీ, నేటిధాత్రి:

అక్రమ అరెస్టులతో, రవాణా వ్యవస్థను స్తంభింపజేసి ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు వెళ్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, మమతా బెనర్జీ, అభిజిత్ దీప్‌కేతో పాటు కాంగ్రెస్, ఇండియా కూటమి కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మోదీ పాలన నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడం సరికాదు

నాయకులు, కార్యకర్తలను విమానాల్లోనే అరెస్టు చేయడం, ఢిల్లీకి వెళ్లే రైళ్లను నిలిపివేయడం, మెట్రో సేవలకు ఆటంకం కలిగించడం ద్వారా రవాణా వ్యవస్థను స్తంభింపజేయడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని రామకృష్ణ విమర్శించారు. పోలీసు బలగాలను తుపాకులతో భారత పౌరులపైకి పంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిరసన తెలిపే హక్కును కాలరాయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.

### అరెస్టులు చేసినా పోరాటం ఆగదు

అరెస్టులు, ఆంక్షలతో ప్రజల పోరాటాన్ని ఆపలేరని డాక్టర్ రామకృష్ణ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్, ఇండియా కూటమి కార్యకర్తలు ఓటు హక్కుల పరిరక్షణ కోసం పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎన్ని అరెస్టులు చేసినా, రైళ్లు, మెట్రో సేవలను నిలిపివేసినా ఉద్యమం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు.

### బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించాలి

ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుకు, రాజ్యాంగ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

### 'మోదీ హటావో.. దేశ్ కో బచావో'

మోదీ, అమిత్ షా అరెస్టులతో ప్రజలను భయపెట్టలేరని రామకృష్ణ అన్నారు. పోలీసు బలగాలను తుపాకులతో ప్రజలపైకి పంపడం, రవాణా వ్యవస్థను స్తంభింపజేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. 'మోదీ హటావో.. దేశ్ కో బచావో' నినాదంతో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్, ఇండియా కూటమి కార్యకర్తలు, దేశ ప్రజలు తమ పోరాటాన్ని కొనసాగిస్తారని స్పష్టం చేశారు.

# డాక్టర్ రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి!



● మాదిగ బిడ్డ సేవలు, పోరాటాలను గుర్తించి గౌరవించాలి

● ఎంఆర్‌పీఎస్ మాజీ అధ్యక్షుడు నద్దునూరి రఘు డిమాండ్

హనుమకొండ, నేటిధాత్రి:

మాదిగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ఆత్మకూర్ మండల ఎంఆర్‌పీఎస్ మాజీ అధ్యక్షుడు నద్దునూరి రఘు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సామాజిక సేవతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం, మాదిగ సమాజ హక్కులు, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించి తగిన రాజకీయ గౌరవం కల్పించాలని కోరారు.

### సమాజ సేవలో ముందుండాలి

మాదిగ బిడ్డలు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగడమే కాకుండా, సమాజ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా సమస్యలపై పోరాడాలని తపనపడే వారిలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వంటి నాయకులు అరుదుగా ఉంటారని నద్దునూరి రఘు అన్నారు. సామాజిక సమస్యలపై స్పందిస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### పార్టీ సేవలకు తగిన గుర్తింపు

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కోసం డాక్టర్ రామకృష్ణ చేస్తున్న సేవలు, పార్టీ కార్యక్రమాల్లో పోషిస్తున్న పాత్ర, ప్రజల సమస్యలపై సాగిస్తున్న పోరాటాలను పరిగణనలోకి తీసుకోవాలని రఘు కోరారు. అర్హత, సేవాభావం, సామాజిక బాధ్యత కలిగిన నాయకులకు రాజకీయంగా తగిన గుర్తింపు లభించినప్పుడే అణగారిన వర్గాలకు ప్రోత్సాహం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.

### ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలనే డిమాండ్‌కు మాదిగ సమాజం తరఫున తమ మద్దతు ఉంటుందని నద్దునూరి రఘు తెలిపారు. "మాదిగ బిడ్డలు ఎదగాలి.. సమాజం కోసం పనిచేసే వారికి గుర్తింపు రావాలి.. ప్రజల కోసం పోరాడే నాయకులకు తగిన గౌరవం దక్కాలి. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ సేవలను, పోరాటాలను, పార్టీ కోసం చేస్తున్న కృషిని గుర్తించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

# పట్టభద్రుల ఓటరు నమోదును ఉద్యమంలా చేపట్టాలి



● కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఇదే అవకాశం

● రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?

● మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



మహబూబాబాద్, నేటిధాత్రి:

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకొని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఓటరు నమోదు గడువు నవంబరు 6తో ముగియనున్నందున పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించి, అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదయ్యేలా కృషి చేయాలని సూచించారు.

### రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?

కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందని ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగులను నిరాశకు గురిచేశారని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్ల భర్తీ ప్రక్రియను కూడా పూర్తిస్థాయిలో ముగించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.

### విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారు

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఎర్రబెల్లి ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడేలా పాలన సాగుతోందని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేసి విద్యావ్యవస్థ అభివృద్ధికి కృషి చేసిందని, ప్రస్తుతం వాటిలో కనీస వసతుల కల్పనలోనూ ప్రభుత్వం విఫలమవుతోందని అన్నారు. గురుకులాల్లో నాణ్యతలేని భోజనం కారణంగా విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నా సరైన పర్యవేక్షణ కనిపించడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు రూ.5 లక్షల హామీ కార్డులు ఇస్తామని చెప్పి, కనీసం ఉపకార వేతనాలు కూడా సకాలంలో అందించలేని పరిస్థితి ఉందన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన విదేశీ విద్యా ఉపకార వేతనాలను నిలిపివేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. విద్యార్థినులకు స్కూటీలు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని ఎప్పుడు అమలు చేస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు.

### నిరుద్యోగ భృతి, ఉద్యోగుల సమస్యలపై సమాధానం చెప్పాలి

అశోక్‌నగర్‌లో నిరుద్యోగులను కలిసి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని ఎర్రబెల్లి గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల భర్తీపై ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిరుద్యోగులను రోడ్డున పడేశారని విమర్శించారు. డిగ్రీ, ఆపై చదువులు పూర్తి చేసిన యువతకు ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో ముఖ్యమంత్రి వెల్లడించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి ఇస్తామని చెప్పిన హామీని కూడా నెరవేర్చాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన వేతన సవరణ సంఘం సిఫారసులు, ప్రయాణ భత్యాలు, కరవు భత్యాల చెల్లింపులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ రంగంలోని ఉద్యోగులు, నిరుద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి పెట్టాలి

ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తూ, ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఎర్రబెల్లి ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు దారితీస్తున్న పరిస్థితులపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల పేరిట విద్యాసంస్థల నిర్మాణం జరుగుతోందంటూ ఆయన చేసిన ఆరోపణలపై కూడా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని అన్నారు.

### పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరైనా విజయం సాధించడం ఖాయమని ఎర్రబెల్లి దయాకర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. యువత, పట్టభద్రులు, నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు గ్రామగ్రామాన పర్యటించి ప్రభుత్వ హామీల అమలులోని లోపాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, సామాజిక మాధ్యమాల వినియోగదారులు ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, రెడ్యా నాయక్, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ కోటాలో డాక్టర్ రామకృష్ణకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

● పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న ప్రజా వైద్యుడు

● అణగారిన వర్గాల గొంతుకకు మండలిలో అవకాశం కల్పించాలి : కె. వెంకట చంద్రకళ డిమాండ్



సంగారెడ్డి, నేటిధాత్రి:

తెలంగాణలో నవంబరు నెలలో ఖాళీ కానున్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానానికి ప్రజా వైద్యుడు, ఉన్నత విద్యావంతుడు, సామాజిక కార్యకర్త, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, గజ్వేల్ డిపో రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్ కె. వెంకట చంద్రకళ డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆమె మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్న డాక్టర్ రామకృష్ణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవికి పూర్తి అర్హుడని పేర్కొన్నారు.

### అణగారిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం

వైద్యరంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం ద్వారా మాదిగ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందని వెంకట చంద్రకళ అన్నారు. తద్వారా దళిత సామాజిక వర్గానికి న్యాయం జరగడంతో పాటు గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. అనేక ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న రామకృష్ణ, మరోవైపు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు.

### సామాజిక న్యాయం కోసం నిరంతర కృషి

వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్గొండ ఉమ్మడి జిల్లాల పరిధిలో దళితులు, బహుజనులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి డాక్టర్ రామకృష్ణ కృషి చేస్తున్నారని వెంకట చంద్రకళ వెల్లడించారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తూ సామాజిక న్యాయం కోసం పనిచేస్తున్న ఆయనకు చట్టసభలో అవకాశం కల్పిస్తే ఆయా వర్గాల సమస్యలను మండలిలో వినిపించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

### అర్హతలకు ప్రాధాన్యం ఇవ్వాలి

విద్య, వైద్యం, సామాజిక అభివృద్ధి రంగాల్లో విశేష సేవలందించిన అర్హులైన వ్యక్తులకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని వెంకట చంద్రకళ కోరారు. ఈ అర్హతలన్నీ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఉన్నాయని పేర్కొంటూ, ఆయన అభ్యర్థిత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు సానుకూలంగా పరిశీలించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# కుందూరు వెంకట్‌రెడ్డి దశదిన కర్మకు హాజరైన ఎర్రబెల్లి, పల్లా

## కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించిన నాయకులు

రాయపర్తి , నేటిధాత్రి:

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన హనుమకొండ మ్యాక్స్‌కేర్ ఆసుపత్రి డైరెక్టర్ కుందూరు వెంకట్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆయన స్వగ్రామంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. కుందూరు వెంకట్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ



సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

● జిల్లా అభివృద్ధికి కేసీఆర్ పాలనే పునాది ● మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



దేవరుప్పుల, నేటిధాత్రి:

జనగామ జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న వారు దేవరుప్పుల మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని సూచించారు.

### బీఆర్ఎస్ హయాంలోనే జిల్లా అభివృద్ధి

కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఎర్రబెల్లి దయాకర్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా ఏర్పడిన తర్వాత ఈ ప్రాంతం అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. నూతన జిల్లా కార్యాలయం, వైద్య కళాశాల, మాతా శిశు ఆసుపత్రి ఏర్పాటుతో పాటు వల్మిడి, బమ్మెర పోతన, పాలకుర్తి సోమేశ్వరస్వామి ఆలయం, జిడికల్ దేవాలయం వంటి ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని తెలిపారు.

### దేవాదుల నీటితో సాగుకు భరోసా

దేవాదుల ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి ఒకప్పుడు ఎడారి ప్రాంతంగా ఉన్న జనగామను సస్యశ్యామలం చేశామని వారు పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటు అనంతరం అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.

### కాంగ్రెస్ పాలనపై విమర్శలు

గత మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని వారు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ మళ్లీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### వేడుకలకు తరలిరావాలని పిలుపు

ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎర్రబెల్లి దయాకర్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి




● యువత భవిష్యత్తుపై వ్యసనాల ప్రభావం తీవ్రం

● నిట్ వరంగల్ మాజీ డైరెక్టర్ జి. రామచంద్ర రెడ్డి

హనుమకొండ, నేటిధాత్రి:

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, తమ భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించాలని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్ మాజీ డైరెక్టర్ జి. రామచంద్ర రెడ్డి సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా హనుమకొండలోని వాగ్దేవి



డిగ్రీ కళాశాలలో 'నషా ముక్త్ యువ' ఇతివృత్తంతో నైబర్‌హుడ్ యువ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామచంద్ర రెడ్డి యువతకు పలు సూచనలు చేశారు.

### వ్యసనాలకు దూరంగా ఆరోగ్యకర జీవనం

వాగ్దేవి డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. నార్కోటిక్స్ విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలు, యువతపై వాటి ప్రభావాన్ని వివరించారు.

### వ్యసన విముక్తికి సహకారం అవసరం

హెల్పింగ్ హ్యాండ్స్ డ్రగ్ డీ-అడిక్షన్ థెరపిస్ట్ పొట్టబత్తుల రాము మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇప్పటికే వ్యసనాలకు గురైన వారు వాటి నుంచి బయటపడేందుకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాస్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డా. ఆకులపెల్లి మధు, మేరా యువ భారత్ వరంగల్ జిల్లా యువజన అధికారి భూక్య సంజీవ్, మేరా యువ భారత్ వరంగల్ సూపరింటెండెంట్ బానోతు దేవీలాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ మైనారిటీ నాయకులు

## గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎర్రబెల్లి దయాకర్‌రావు



రాయపర్తి , నేటిధాత్రి:

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మైనారిటీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నాయకుడు ఎనబోతుల దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. పార్టీలో చేరిన నాయకులకు గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

### మైనారిటీ నాయకుల చేరిక

కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ అంకుశావలి, షరీఫ్ అబ్దుల్ రెహమాన్, శంషుద్దీన్, అబ్బాస్ అలీ ముస్తఫా, రజాక్, అలీ జాన్, బషీరుద్దీన్, రజాక్ గుమ్మావలి, షరీఫ్, హుస్సేన్ అక్బర్, యాకుబ్ పాషా, గుంశవలి, సాదవాలి, మహమూద్ భాష, అఖిన్ బాషా బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కొండూరు గ్రామానికి చెందిన స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999